మహబూబ్‌నగర్
వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల/నారాయణపేట



# మా సమస్యలు ఆలకించండి

**పీయూ వీసీకి వినతి పత్రం ఇచ్చిన ఒప్పంద అధ్యాపకుల సంఘ నాయకులు**

**మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 28 ప్రభాతవార్త :** మా సమస్యలు పరిష్కరించండి అంటూ సోమవారం పరిపాలన భవనంలో ఉపకులపతి ఆచార్య శ్రీనివాస్, రిజిస్ట్రార్ డా. మధుసూదన్‌రెడ్డికి ఒప్పంద అధ్యాపకుల సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘం నాయకులు మాట్లాడుతూ యూనవర్సిటీ ప్రారంభం నుంచి అరకొర జీతాలతో పని చేస్తున్నామని, బోధనతో పాటు ఎన్నో అదనపు డ్యూటీలు చేస్తున్నామని, నెట్, సెట్, పీహెచ్‌డీ అర్హతలు ఉన్నప్పటికీ గత ప్రభుత్వం క్రమబద్ధీకరణ చేయలేదని, ఉద్యోగ భద్రతతో కూడిన 7వ పీఆర్‌సి అమలు కోసం కృషి చేయాలని కోరారు. సమావేశంలో వీసీ శ్రీనివాస్ మాట్లాడుతూ మీ సమస్యలపై అవగాహన ఉందని,నాపరిధిలో మీకూ సమస్య ఉన్న పరిష్కరిస్తానని,సెల్ఫ్ ఫైనాన్స్ కోర్స్‌లను రెగ్యులర్ కోర్సులుగా మార్చి, పోస్టులు మంజూరు చేయిస్తానని, ఆర్థిక పరమైన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు డా.భూమయ్య, డా. అర్జున్‌కుమార్, డా.శ్రీధర్‌రెడ్డి, డా.రవికుమార్,డా.పర్వతాలు, డా.ప్రభాకర్‌రెడ్డి, మాధురిమోహన్, అధ్యాపకులు డా.చిన్నాదేవి, సుష్మిత, సుజాత, డా.రవికాంత్, డా.ఈశ్వర్, రాంమోహన్, నాగరాజు, సురేష్, డా. మధు, డా.గురుస్వామి, డా.రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



వీసికి వినతి పత్రం అందజేస్తున్న ఒప్పంద అధ్యాపకులు

## ప్రజావాణి ఫిర్యాదులను

# ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

**వనపర్తి, అక్టోబరు 28 ప్రభాతవార్త :** ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారుల ను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ నగేష్ లతో కలిసి ప్రజల నుంచి కలెక్టర్ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రజావాణి ద్వారా ఈ జిల్లాకు సంబంధించిన ప్రజావాణి ఫిర్యాదులు,జిల్లా ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను ఎప్పటిక ప్పుడు సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజావాణి సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ ,ఫిర్యాదుదారులకు తగిన సమాచారం అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. సోమవారం ప్రజావాణికి మొత్తం 51 ఫిర్యాదులు వచ్చినట్లు కలెక్టర్ తెలిపారు.



ఫిర్యాదులను స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్

**అవినీతి నిర్మూలనకు ప్రతిజ్ఞ**

సమాజంలో అవినీతిని నిర్మూలించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కలెక్టర్ అన్నారు. సెంట్రల్ విజిలెన్స్ కమిషన్ సూచన మేరకు అధికారులు, సిబ్బందితో జిల్లా యువజన క్రీడల అధికారి సుధీర్ రెడ్డి అవినీతి నిర్మూలన ప్రతిజ్ఞ చేయించారు. భారతదేశ పౌరునిగా అవినీతిని ప్రోత్సహించనని, అవినీతికి పాల్పడని దేశాన్ని అవినీతి రహితంగా రూపుదిద్దడంలో నా వంతు కృషి చేస్తానని ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఆర్డిఓ పద్మావతి, జిల్లా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి ఫిర్యాదులను

# సత్వరమే పరిష్కరించాలి

**గద్వాల,అక్టోబరు 28 ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ బి.యం. సం తోష్ అధికారులకు సూచించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 35 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు అదనపు కలెక్టర్ లక్ష్మీనారాయణ, నర్సింగరావు, ఆర్డిఓ రామచందర్‌లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా అర్జీలను పెండింగులో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల, అధికారులు పాల్గొన్నారు.




ఫిర్యాదుల ను స్వీకరిస్తున్న కలెక్టర్

# గీత కార్మికులకు రక్షణ కవచాలు కాటమయ్య కిట్లు

**- ప్రమాదాలు నివారించేందుకే**

**కాటమయ్య కిట్లు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి**



గౌడ సోదరులకు కాటమయ్య కిట్లను పంపిణీ చేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, అక్టోబరు 28 ప్రభాతవార్త:**గీత కార్మికుల రక్షణ కోసమే కాటమయ్య కిట్లను ప్రభుత్వం అందిస్తుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొన్నారు. సోమవారం కల్వకుర్తి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కల్వకుర్తి, వెల్దండ మండలాలకు చెందిన 56 మంది లబ్దిదారులకు నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే కసరెడ్డి నారాయణరెడ్డి కాటమయ్య రక్షణ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ గీత కార్మికుల వృత్తి ప్రమాదకరమైందన్నారు. కొన్ని సందర్భాల్లో ఈత, తాటి చెట్లను ఎక్కే క్రమంలో గీత కార్మికులు ప్రమాదాల భారిన పడి ప్రాణాలను కోల్పోతున్న సంఘటనలు ఉన్నాయని వాటిని నివారించేందుకు ప్రభుత్వం కాటమయ్య కిట్లను పంపిణీ చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్‌రెడ్డి వృత్తిదారులకు ఉపయోగకరంగా ఉండే ఎన్నో సంక్షేమ పథకాలను తీసుకొస్తున్నారన్నారు. ప్రత్యేకంగా కాటమయ్య కిట్ల వల్ల గీత కార్మికులను ప్రమాదాల బారి నుంచి కాపాడుకోవచ్చునని ఎమ్మెల్యే తెలిపారు. కాటమయ్య కిట్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యేలకు గౌడ సోదరులు ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ వెంకట్‌రెడ్డి, నాయకులు జిల్లెల్ల రాములు, రమాకాంత్‌రెడ్డి,రవిగౌడ్ అధికారులు మండలాలకు చెందిన లబ్దిదారులు తదితరులు ఉన్నారు.

# జడ్చర్లకు అదనపు పోలీస్ సిబ్బందిని ఇవ్వండి

**డిజిపిని కలిసి కోరిన ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి**

**జడ్చర్ల,అక్టోబరు28 ప్రభాతవార్త:** పట్టణంలో పెరుగుతున్న జనాభా అవసరాలు,లావాదేవీలను దృష్టిలో ఉంచుకొని అదనపు పోలీస్ సిబ్బందిని మంజూరు చేయాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి కోరారు. ఈ మేరకు ఆయన సోమవారం రాష్ట్ర డీజీపీ డా.జితేందర్‌ను కలిసి కోరారు. జడ్చర్లలో ప్రస్తుతం స్థానిక స్థానికేతరుల జనాభా 1.25 లక్షల దాకా ఉండగా ప్రతిరోజూ 30వేలమంది పట్టణానికి రాకపోకలు సాగిస్తున్నారని అనిరుధ్‌రెడ్డి చెప్పారు.జడ్చర్ల మండ లం జనాభా కూడా లక్ష దాటిందన్నారు. జడ్చర్ల 44వ నంబర్ జాతీయ రహదారి, 167వ నంబర్ జాతీయ రహదారుల కూడలిగా ఉందని గుర్తు చేశారు.అలాగే రైల్వేద్వారా పెద్దసంఖ్యలో ఎగుమతి,దిగుమతులు కూడా జరుగుతున్న కారణంగా వాహనాల రాకపోకలు కూడా ఎక్కువగా ఉంటున్నాయని అభిప్రాయపడ్డారు. ఈ కారణంగానే జడ్చర్లలో ఇప్పుడున్న ఒక్క పోలీస్ స్టేషన్‌పై పనిభారం పెరుగుతోందని,దీనివల్ల సమస్యలు పరిష్కరించడంలో ఇబ్బందులు పెరుగుతున్నాయ న్నారు. ఈ నేపథ్యంలోనే జడ్చర్ల పట్టణంలో అక్రమ కార్యకలాపాలను అడ్డుకోవడానికి,వాహనాల రాకపోకలను నియంత్రించడానికి అదనపు పోలీస్ సిబ్బంది కావాల్సిన అవసరం ఉందని ఆయన వివరించారు. కాగా ఈ విషయం గురించి సానుకూలంగా స్పందించిన డీజీపీ జితేందర్ ఈ విషయంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యేకు హామీ ఇచ్చారు.

# ప్రజాధనం లెక్క తీస్తాం..

**ఇరిగేషన్ ప్రాజెక్టు మీద పెట్టిన ఖర్చులపై దృష్టి**

**భవిష్యత్తులో వెలికి తీసే సత్యాలను చూసి, బిఆర్ఎస్ నాయకులు భయం**

**మీడియా సమావేశంలో ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి**

మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 28 ప్రభాతవార్త : పిఎసి ఛైర్మన్ అరికెపూడి గాంధీ అధ్యక్షతన సోమవారం హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రజాపద్దుల కమిటి సమావేశాన్ని బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కావాలనే దురుద్దేశంతోనే పిఎసి సమావేశాన్ని బహిష్కరించారని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి మండిపడ్డారు. పిఎసి సభ్యులు, అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణతో కలిసి సీఎల్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అకౌంటెంట్ జర్నల్ చాలా ఆశ్చర్యకరమైన విషయాలు తెలిపారని, గత పది సంవత్సరాలుగా ఎన్నో అంశాలను పెండింగ్‌లో ఉంచారని, గతంలో పిఎసి ఛైర్మన్‌ను ప్రతిపక్ష పార్టీలకు ఇవ్వకుండా, పిఎసికి సంబందించిన ఏ ముఖ్యమైన అంశాల మీద చర్చ జరగలేదని ఇప్పుడు మా దృష్టికి తెచ్చారని ఆయన చెప్పారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ నిస్పక్షపాతంగా వ్యవహరిస్తుందని, లక్షల కోట్ల రూపాయలు ఇరిగేషన్ ప్రాజెక్టుల మీద ఇతర ప్రాజెక్టుల మీద పెట్టిన ఖర్చు గురించి దృష్టి పెడుతుందని, అందులోని లోపాలను, దొంగతనాన్ని భవిష్యత్తులో పిఎసి సమావేశంలో ఎక్కడ నిజాలను వెలికి తీస్తుందో అని గమనించి, బిఆర్ఎస్ వారు భయపడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. పిఎసి సమావేశం సాధారణంగా నెలకు కనీసం ఒకటి రెండు మార్లు నిర్వహించాలని ఉన్నా, గత బిఆర్ఎస్ ప్రభుత్వం మూడు నెలలకు 6 నెలలకోసారి సమావేశాలు నిర్వహించారని ఆయన అన్నారు. ఖచ్చితంగా గత ప్రభుత్వంలో పిఎసి వ్యవహరించిన తీరును తెలుసుకుని, రాజ్యాంగంలో పొందుపరిచిన నియమాలకు అనుకూలంగా చట్టసభల్లో పిఎసి ఎలాంటి పాత్ర పోషించాలో ఆ పాత్ర మేము పోషిస్తామని ఆయన స్పష్టం చేశారు. కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ అందించిన రిపోర్టు తీసుకుని దానిని కూలంకశంగా చర్చించి, అధికారుల సమక్షంలో వివరణ తీసుకుంటామని, గత పిఎసిలో జరిగిన ఖర్చుల వివరాలు పారదర్శకంగా లేకున్నా అకౌంట్బిలిటీ లేకున్నా ఖర్చు చేయాల్సిన దానికంటే ఎక్కువ ఖర్చు చేయించిన సందర్భంలో ప్రజాధనం సద్వినియోగం జరిగిందా లేక దుర్వినియోగం జరిగిందా అని, ఖర్చులు సహేతుకమైన సందర్భంగా వినియోగించారా లేక ఏదైనా కుట్రపూరితమైన కారణాలు ఉన్నాయా అని కూలంకషంగా చర్చించడం జరుగుతుందని ఆయన చెప్పారు. పిఎసి ప్రజలకు జవాబుదారిగా, అసెంబ్లీకి జవాబుదారిగా, రాజ్యాంగ స్ఫూర్తికి లోబడి నియమ నిబంధనల ప్రకారం లెక్కలు తేల్చి ప్రజలకు వివరించాల్సిన బాధ్యత పిఎసిపైన ఉందని అందుకే ప్రతినెల రెండుసార్లు లేదా ఒకసారి అయినా సమావేశం నిర్వహించాలని ఛైర్మన్‌కు విజ్ఞప్తి చేయడం జరిగిందని ఆయన చెప్పారు.




మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

## సామాజిక, విద్య, ఆర్థిక, ఉద్యోగ, రాజకీయ, కుల అంశాలపై సర్వే

# ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్ అధికారులకు ఆదేశించారు**

**గద్వాల,అక్టోబరు 28 ప్రభాతవార్త:** సోమవారం ఐ.డి.ఓ.సి కాన్ఫరెన్స్ హాల్ నందు ఇంటింటి సర్వే కార్యక్రమం ఏర్పాట్లపై సంబంధిత అధికారులకు పలు సూచనల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సమగ్ర సర్వే నవంబర్ 4 నుండి 17 వ వరకు నిర్వహించడం. జరుగుతుందని అన్నారు. సర్వే కోసం ఎమ్యూనెటర్లు, ఎమ్యూనేటర్ల బ్లాక్, హౌస్ లిస్టింగ్ ప్రణాళికలను సిద్ధం చేయాలని ఆదేశించారు. మండలం వారీగా ఎం.పి.డి.ఓ లు, తహసీల్దార్లు ఎమ్యూనేటర్ల ఎంపికను శ్రద్ధతో జరిపి వారి వివరాలను బ్లాక్ వారీగా రేపు అందజేయాలని ఆదేశించారు. మున్సిపల్ పరిధిలో అన్ని ఏర్పాట్ల ను పర్యవేక్షించి, అవసరమైన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్లకు ఆదేశించారు. రెవెన్యూ గ్రామాలు, గ్రామ పంచాయతీలలో విలీనం కావడంతో ఎదురవుతున్న సమస్యల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. డిజిటలైజేషన్ కోసం డేటా ఎంట్రీ ఆపరేటర్లను కూడా ఏర్పాటు చేయాలన్నారు. సర్వే నిర్వహణ కోసం ఎమ్యూనేటర్లు సంబంధించిన ప్రత్యేక శిక్షణను ట్రేనర్స్ ఆఫ్ ట్రేనర్స్ ద్వారా ఐడిఓసి హాల్‌లో రేపు ఏర్పాటు చేయానున్నటట్లు తెలిపారు. సర్వే పనిని వేగంగా మరియు విజయవంతంగా పూర్తి చేయడానికి అత్యుత్తమ ఎమ్యూనేటర్లను ఎంపిక చేయాలని, అవసరమైతే అదనంగా ఆదేశించారు. ప్రతి తాహసిల్దార్ ఎంపిడిఓ దగ్గర గ్రామ పంచాయితీలు , మున్సిపాలిటీల నివాస స్థలాల మ్యాప్‌లు, హౌస్‌లిష్టింగ్ ఫార్మాట్, 57 ప్రశ్నల ఫార్మాట్, సర్వే పూర్తి అయిన ఇంటిపై అతికించు స్టికర్ అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. ఈ సర్వే అన్ని ప్రభుత్వ పథకాల అమలులో కీలక పాత్ర పోషిస్తుందని, ఎటువంటి తప్పులు లేకుండా, ఎంత త్వరగా సాధ్యమైతే అంత త్వరగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, ఆర్‌డిఓ రామ్ చందర్, జెడ్పిసిఈఓ కాంతమ్మ, డిపిఓ శ్యామ్ సుందర్, మున్సిపల్ కమిషనర్లు, అన్ని మండలాల తాహసిల్దార్లు, ఎంపిడిఓ లు తదితరులు ఉన్నారు.



అధికారులతో సమావేశమైన జిల్లా కలెక్టర్ సంతోష్, అదనపు కలెక్టర్‌లు, సిఈఓ, ఆర్డిఓ, తాహసీల్దార్‌లు

# ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

**మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేంద్రిబోయి ఆదేశం**

**ప్రజావాణికి 91 ఫిర్యాదులు**

**ఫిర్యాదుల్లో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, పెన్షన్ రెన్యువల్ దరఖాస్తులు అధికం**

**మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 28 ప్రభాతవార్త :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ విజయేందిరబోయి అధికారులను ఆదేశించారు. సమీకృత జిల్లా కార్యాలయ సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 91 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు, అదనపు కలెక్టర్లు శివేంద్ర ప్రతాప్, మోహన్‌రావులకు విన్నవిస్తూ ఆర్జీలు సమర్పించారు. కాగా ఆర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో ఎక్కువగా డబుల్ బెడ్‌రూం ఇండ్లు, సర్వేల్యాండ్ రికార్డ్సు, పెన్షన్‌లు మంజూరు ఆగిపోయిన పెన్షన్‌లు రెన్యువల్, విద్యాశాఖకు సంబంధించిన దరఖాస్తులు ఉన్నాయి. ప్రజావాణి అనంతరం జిల్లా అధికారుల సమన్వయ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ సీఎం ప్రజావాణి, ప్రజావాణి దరఖాస్తులు పెండింగ్



ప్రజావాణిలో పాల్గొన్న అధికారులు



ఫిర్యాదులు స్వీకరిస్తున్న కలెక్టర్ విజయేంద్రబోయి

సమీక్షిస్తూ పెండింగ్ వాటిని వెంటనే పరిష్కారం చేయాలని సూచించారు. మంత్రులు, ప్రజా ప్రతినిధుల నుండి వచ్చిన లేఖలకు వెంటనే రిప్లై ఇవ్వాలని కోరారు. నవంబరు మొదటి వారంలో నిర్వహించనున్న సాంఘిక, ఆర్థిక సర్వేకు సంబంధించి 2 వేల మంది సిబ్బంది ఎన్యుమరేటర్‌లు, సూపర్‌వైజర్‌లుగా అవసరం ఉంటుందని, ఇందుకు సంబంధించి అన్ని శాఖలు, మండలస్థాయి వరకు సిబ్బంది వివరాలు వెంటనే అందజేయాలని అన్నారు. సోమవారం జిల్లా నుండి ఏడుగురు మాస్టర్ ట్రైనర్‌లు హైద్రాబాద్‌లో శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. 51మందిని జిల్లా ట్రైనర్‌లు, మండలానికి ముగ్గురు చొప్పున ఈనెల 29న శిక్షణ ఉంటుందని తెలిపారు. 150 గృహాలకు ఒక ఎన్యుమరేషన్ బ్లాక్‌గా విభజించి ఒక్కొక్క బ్లాక్‌ను ఎన్యుమరేటర్,10బ్లాక్‌లకు ఒక సూపర్‌వైజర్‌లను నియమించనున్నట్లు తెలిపారు. ఎంపిడిఓలు,తహసిల్దార్‌లు,మండలానికి ప్రత్యేక అధికారులుగా ఉన్న జిల్లా అధికారులు పర్యవేక్షణ చేస్తారని అన్నారు.సర్వేను 10 రోజుల్లో పూర్తి చేయాల్సి ఉంటుందని అన్నారు. సబ్ సెంటర్‌ల నిర్మాణంకు పంచాయతీ భవనాల నిర్మాణానికి సంబంధించి భూ సమస్య ఉన్న గ్రామాల వివరాలు రెవెన్యూ అదనపు కలెక్టర్‌లు అందజేయాలని పంచాయతీరాజ్ ఈఈ, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారిని కలెక్టర్ సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలపై సమీక్షించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలిక వసతులు, తేమ యంత్రాలు, ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు, ప్యాడి డ్రయర్‌లు, టార్పాలిన్‌లు సరిపడా సరఫరా చేయాలని అన్నారు. సమావేశంలో డిఆర్‌డిఓ నర్సింహులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేకు

# ప్రణాళికాబద్ధంగా సన్నద్ధం కావాలి..

**వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**



కుటుంబ సర్వే పై సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

**వనపర్తి,అక్టోబరు 28 ప్రభాతవార్త :** త్వరలో ప్రారంభమయ్యే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రణాళికాబద్ధంగా సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. సోమవారం ఉదయం కలెక్టరేట్ కాన్ఫరేన్స్ హాల్లో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్,జిల్లా అధికారులు, తహశీల్దార్లతో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేపై సమీక్ష సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే నిర్వహించడానికి ప్రభుత్వ ఉత్తర్వులు సంఖ్య 18 విడుదల చేయడం జరిగిందని, సర్వే కొరకు త్వరలో పూర్తిస్థాయి విధి విధానాలు జారీ చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఏ ఒక్క ఇల్లు, కుటుంబం వదలకుండా అన్ని కుటుంబాలు, ఇళ్ళ సర్వేలో నమోదు అయ్యే విధంగా ప్రణాళికలు చేసుకోవాలని సూచించారు. 2011 సర్వే ప్రకారం మున్సిపాలిటీ, గ్రామస్థాయిలో ఎన్యుమరేటర్లను ఎంపిక చేసుకోవాలని సూచించారు. అంగన్వాడీ కార్యకర్తలు, పంచాయతీ సెక్రటరీలు,ఫీల్డ్ అసిస్టెంట్‌లు, టెక్నికల్ అసిస్టెంట్‌లు,వి.ఏ.ఒలను ఎన్యుమరేటర్లుగా ఎంపిక చేయాలని సూచించారు. మండల, జిల్లా స్థాయి కార్యాలయాల్లో పనిచేస్తున్న జూనియర్ అసిస్టెంట్‌లు, సీనియర్ అసిస్టెంట్,ఎంపీడీఓ,ఎంపీలు తదితర సిబ్బందిని - మిగతా2లో..

## రైతులకు న్యాయం

# జరిగేలా అన్ని చర్యలు...

**- లబ్ధిదారులందరికి పథకాల పంపిణీ:ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబరు 28 ప్రభాతవార్త:**ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు రైతుల ప్రయోజనాలను కాపాడుతూ వారికి న్యాయం జరిగేలా అన్ని చర్యలు తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి అన్నారు. తాడూర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన సంఘం భవనాన్ని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి,డీసీసీబీ ఛైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి ప్రారంభించారు. అదే విధంగా లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాది ముబారక్ చెక్కులతో పాటు సీఎంఆర్ఎఫ్ చెక్కులు, గీత కార్మికులకు కాటమయ్య కిట్లను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత సమ యంలో రైతులకు అండగా నిలువాల్సిన బాధ్యత ఉందన్నారు. గత ప్రభుత్వం రాజకీయాలతోనే సంక్షేమ పథకాలకు లబ్దిదారులను ఎంపిక చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి నాయ కత్వంలో రాజకీయాలతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాల ను పంపిణీ చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో విలువలతో కూడిన రాజకీయాలను చేస్తూ అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామన్నారు. అందు లో భాగంగానే ప్రభుత్వం 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్‌ను అమలు చేయడం జరుగుతుందని, అదే విధంగా 500లకు సిలండర్లు, సన్నవడ్లకు రూ.500 బోనస్‌తో పాటు అనేక పథకాలను అందించడం జరుగుతుందని వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో త్వరలో ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ నూతన పెన్షన్ లబ్దిదారుల ఎంపికతో పాటు అర్హులందరికి రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పట్టణాలకు ధీటుగా పల్లెలను అభివృద్ధి చేసేందుకే నియోజకవర్గాన్ని నాగర్‌కర్నూల్ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలోకి తీసుకొని రావడం జరిగిందని, దీని వల్ల ఎలాంటి పన్నులు ప్రజలపై భారం పడదని, అభివృద్ధిలో మాత్రం పట్టణాలకు సమానంగా నిధులను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో తాడూర్ సింగిల్‌విండో ఛైర్మన్ రామచంద్రారెడ్డి, వైస్ ఛైర్మన్ వెంకట్‌రెడ్డి, సీఈఓ ఆంజనేయులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు ఉన్నారు.



సింగిల్‌విండో భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యేలు

## మహిళా శక్తిని

# ప్రపంచానికి చాటిచెప్పాలి

**పేట కలెక్టర్ సిక్తాపట్నాయక్, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి**

**మక్తల్,అక్టోబరు28 ప్రభాతవార్త:**నేటి పోటీ ప్రపంచంలో మహిళలు అన్ని రంగాల్లోనూ విశేషంగా రాణించి మహిళా శక్తిని ప్ర పంచానికి చాటి చెప్పాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. పట్టణంలోని తహసిల్దార్ పాత నివాస భవన ఆవరణలో రుద్రసముద్రం ధనలక్ష్మి మహిళా సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇందిరా మహిళాశక్తి క్యాంటిన్‌ను సోమవారం ప్రారంభించారు. క్యాంటిన్‌ను ప్రారంభించేందుకు వచ్చిన కలెక్టర్, ఎమ్మెల్యేకు మహిళా సంఘం సభ్యులు ఘనస్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్, ఎమ్మెల్యే రిబ్బన్ కట్‌చేసి మహిళా శక్తి క్యాంటిన్‌ను ప్రారంభించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొత్తం రూ.6 లక్షల 40 వేల పెట్టుబడితో మహిళాశక్తి క్యాంటిన్‌ను ఏర్పాటుచేసిన సంఘం ప్రతినిధులు రాజేశ్వరి, శశికళ, మహాదేవిలను కలెక్టర్, ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ఏ నియోజకవర్గంలో రెండు మహిళా శక్తి క్యాంటిన్ల ప్రారంభం - మిగతా4లో..



మహిళా శక్తి క్యాంటిన్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

## అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయాలి...

**కల్వకుర్తి, అక్టోబరు28 ప్రభాతవార్త:** మున్సిపాలిటిలో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతంగా, నాణ్యతగా పూర్తి చేయాలని మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం పేర్కొన్నారు. సోమవారం మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో చేపడుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపాలిటిలో పరిధిలోని 18,22వ వార్డులో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ షాహేద్, మాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలం, 21, 22ల కౌన్సిలర్లు బోజిరెడ్డి, సైదులు, అసిస్టెంట్ ఇంజనీర్ షబ్బీర్ అహ్మెద్, పీఏసీఎస్ చైర్మన్ జనార్ధన్‌రెడ్డి, నాయకులు జూలూరి రమేష్‌బాబు, షాన్‌వాజ్‌ఖాన్, నూనె శ్రీను, బావండ్ల మధు, తాహేర్‌అలీ, శ్రీధర్‌రెడ్డి, మాధవరెడ్డి, వెంకటేష్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సుధాకర్, లక్ష్మారెడ్డి, నాగేష్‌గౌడ్ తదితరులు ఉన్నారు.



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న దృశ్యం

## జిల్లా టియుడబ్ల్యుజె (ఐజేయూ) నూతన కమిటీ ఎన్నిక

**నారాయణపేట టౌన్,అక్టోబరు 28 ప్రభాతవార్త :** నారాయణపేట జిల్లా టియుడబ్ల్యుజే (ఐజేయు) ప్రథమ మహాసభల్లో భాగంగా సోమవారం టియూడబ్ల్యుజె (ఐజేయు) కార్యదర్శి మధుగౌడ్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులు కోయిల్‌కొండ నారాయణరెడ్డి, ప్రధాన కార్యదర్శి శివశంకర్, ఉపాధ్యక్షులు హనుమంతు, వెంకట్, గురుప్రసాద్, అదనపు కార్యదర్శి లింగప్ప, కార్యదర్శి అజీజ్ అహ్మద్ ఖాన్ (సియాసత్), విఠోబా, అశోక్, మహ్మద్(తఖి), కోశాధికారి మధుకర్, ప్రచార కార్యదర్శి సురేష్, హెల్త్ కన్వీనర్ సంజీవ్ ప్రకాష్, ఎడ్యుకేషన్ కన్వీనర్ రాజేష్, క్రమశిక్షణ కన్వీనర్ శ్రీధర్, లీగల్ సెల్ కన్వీనర్ బాల్‌రాజ్, కార్యవర్గ సభ్యులు బి. చంద్రశేఖర్, షబ్బీర్, నరసింహ, వీరేష్, మన్సూర్ అహ్మద్, వీరన్న, ఎల్లారెడ్డి, ప్రహ్లాద్‌రెడ్డి, సురేష్, ఆంజనేయులు, రమేష్, షఫీ, రమేష్‌గౌడ్‌లను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో టియుడబ్ల్యుజె ఐజేయు రాష్ట్ర, జిల్లా నాయకులు తదితరులు ఉన్నారు.

## అమ్మ పేరుతో ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి...

**కల్వకుర్తి, అక్టోబరు 28 ప్రభాతవార్త:**కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామి వివేకానంద సేవా బృందం, మై భారత్-జిల్లా యువజన క్రీడా శాఖ ఆధ్వర్యంలో ఎక్ పెడ్ మా కా నామ్ అమ్మ పేరుతో ఒక మొక్క నాటాలనే కార్యక్రమాన్ని స్థానిక గాంధీనగర్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహించినట్లు స్వామి వివేకానంద సేవా బృందం అధ్యక్షులు శివ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు. సేవా బృందం అధ్యక్షులు శివకుమార్ మాట్లాడుతూ ప్రధాని మోడీ పిలుపుమేరకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని, నాటిన మొక్కను కాపాడాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సునిత, ఉపాధ్యాయులు ప్రదీప్‌కుమార్, అంగన్‌వాడీ టీచర్ ఫాతిమా, సేవా బృందం సభ్యులు లక్ష్మీనారాయణ, విద్యార్థులు తదితరులు ఉన్నారు.



పాఠశాల ఆవరణలో మొక్కలు నాటుతున్న దృశ్యం

## పెండింగ్‌లో ఉన్న 4 డీఎలను

## విడుదల చేయాలని తహసీల్దార్‌కు వినతి

**కల్వకుర్తి, అక్టోబరు 28 ప్రభాతవార్త:**పెండింగ్‌లో ఉన్న 4 డీఎలను వెంటనే విడుదల చేయాలని సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఇబ్రహీంకు (టీపీయూఎస్) తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేసినట్లు ఆ సంఘం అధ్యక్షులు పర్వతాలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీనివాస్ మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న డీఏ బిల్లులు వెంటనే విడుదల చేయాలని, పీఆర్సీని వెంటనే విడుదల చేయాలని, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలనే డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.కార్యక్రమంలో మండల అధ్యక్షులు పర్వతాలు, ప్రధాన కార్యదర్శి జైపాల్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి నర్సిరెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.



తహసీల్దార్‌కు వినతి పత్రం
అందజేస్తున్న ఉద్యోగుల సంఘం నాయకులు

## రాష్ట్ర వ్యవసాయ కమిషన్

## సభ్యులు కేవీఎన్‌రెడ్డికి ఘన సన్మానం

**కల్వకుర్తి, అక్టోబరు 28 ప్రభాతవార్త:**తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులుగా నియమితులైన కేవీఎన్‌రెడ్డిని సోమవారం కల్వకుర్తి పట్టణ స్వామి వివేకానంద సేవా బృందం సభ్యులు వంగూరు మండలం కొండారెడ్డి పల్లి గ్రామంలోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. స్వామి వివేకానంద సేవా బృందం ఆధ్వర్యంలో కేవీఎన్‌రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సేవా బృందం అధ్యక్షులు శివకుమార్ మాట్లాడుతూ కల్వకుర్తి ప్రాంత నాయకుడు రాష్ట్ర వ్యవసాయ విభాగంలో గౌరవ బాధ్యతలు చేపట్టడం చాలా సంతోషకరమన్నారు. రానున్న రోజుల్లో వ్యవసాయంలో రైతులకు వ్యవసాయ యంత్రాలపై సబ్సిడీతో పాటు కొత్త పథకాలపై రైతులకు మేలు జరిగే విధంగా శ్రీకారం చుట్టాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు దుర్గప్రసాద్, సేవా బృందం సభ్యులు శివ, రామకృష్ణ, లక్ష్మీనర్సింహ్మా తదితరులు ఉన్నారు.



కేవీఎన్‌రెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

## రాంపురం రోడ్డు పనులు త్వరలో ప్రారంభిస్తాం

### ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**పెబ్బేరు అక్టోబరు 28 ప్రభాతవార్త :** పెబ్బేరు మండల రాంపురం గ్రామానికి నేషనల్ హైవే 44 నుండి గ్రామానికి దాదాపుగా సుమారు 3 కిలీమిటర్ల మేర ఉందని సంబంధిత ఆర్ అండ్ బి అధికారుల ద్వారా అంచనా వేసి రవాణా శాఖ మంత్రి కోమటి రెడ్డి ,వెంకట్‌రెడ్డి నివేదిక ఇచ్చామని త్వరలో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తామని వనపర్తి ఎమ్మెల్యే తూడిమేఘారెడ్డి గ్రామ కాంగ్రెస్‌నాయకులు పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీనాయకులకు తెలియజేశారు. ఈకార్యక్రమంలో జిల్లాఎస్సీ సెల్ మాజీఅధ్యక్షులు గంధంరాజశేఖర్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్, మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, మండల సీనియర్ నాయకులు సత్యానారాయణ రెడ్డి, శివ కుమార్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



రాంపురం గ్రామస్తులకు హామీ ఇస్తున్న ఎమ్మెల్యే

## బాధితుడికి ఎల్ ఓ సి అందజేసిన ఎమ్మెల్యే

**పెబ్బేరు అక్టోబరు 28 ప్రభాతవార్త :** పెబ్బేరు మండలం అయ్యావారి పల్లి గ్రామానికి చెందిన నాగేంద్రం గత కొన్ని నెలలుగా తలకు సంబంధించిన వ్యాధితో తీవ్ర అనారోగ్యం చేత బాధ పడుతున్నారు. ఈ విషయం స్థానిక నాయకులు వేణు,గోపాల్, లక్ష్మణ్ నాయుడు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకెళ్లగా మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని నిమ్స్ హాస్పిటల్‌కి పంపించి చికిత్సకు సంబంధించిన 2,50,000/- (రెండు లక్షల యాభై వేలు) ఎల్ ఓ సి ని మంజూరీ చేయించి బాధితునికి ఇవ్వమని గ్రామ నాయకులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ మహేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్,జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్,తోమాలపల్లి మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్, మండల సత్యానారాయణ రెడ్డి, వేణు గోపాల్, లక్ష్మణ్ నాయుడు, శివ కుమార్,బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర కుటుంబ సర్వేకు

## ప్రణాళికాబద్ధంగా సన్నద్ధం కావాలి..

మొదటి పేజీ తరువాయి భాగం..

సూపర్వైజర్ లుగా ఎంపిక చేయడం జరుగుతుంది,మండల నోడల్ అధికారులు, జిల్లా నోడల్ అధికారులను ఎంపికచేసి సమగ్ర ప్రణాళికతో సర్వేకు సిద్ధం కావాలని అధికారులను ఆదేశించారు. కుటుంబ సర్వే పై మాస్టర్ ట్రైనర్ లు త్వరలో మండల, గ్రామ స్థాయి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.వనపర్తి జిల్లాలో 5 మున్సిపాలిటీలతో పాటు 228 రెవెన్యూ గ్రామాలు అందులో 262 గ్రామ పంచాయతీల్లో సమగ్ర కుటుంబ సర్వే నిర్వహించాల్సి ఉంటుంది. 2011 తర్వాత కొత్తగా ఏర్పడిన ఆవాస ప్రాంతాలు, ఇళ్లను గుర్తించి ఎన్యుమరేటర్ బ్లాకులు చేయాల్సి ఉంటుందని తెలియజేశారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం నగేష్, ఆర్డీఓ పద్మావతి ,జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్, తహశీల్దార్ పాల్గొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్లకు పేస్కేల్ ఇవ్వాలని కలెక్టర్‌కు వినతి పత్రం

**మహబూబ్‌నగర్,అక్టోబరు 28 ప్రభాతవార్త :** తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం తెలంగాణ గ్రామీణ ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ అసోసియేషన్ సిఐటియు అనుబంధ సంఘం జిల్లా కమిటి ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ విజయేంద్రబోయికి వినతి పత్రం అందజేశారు. ఫీల్డ్ అసిస్టెంట్‌లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, పేస్కేలు ఇవ్వాలని, కనీస వేతనాల ప్రకారం రూ. 26 వేలు జీతం అమలు పరచాలని, సర్కులర్ నంబర్ 47, 79ని వెంటనే ఉపసంహరించాలని, లిస్టు మూడులో ఉన్న ఫీల్డ్ అసిస్టెంట్లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్, జిల్లా కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి, సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారాయణగౌడ్ హాజరై మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 7 వేల మంది ఫీల్డ్ అసిస్టెంట్లు 2006 నుండి పని చేస్తున్నారని, 18 సంవత్సరాలుగా క్షేత్రస్థాయిలో గ్రామీణ ప్రాంతాల్లో జాబ్ కార్డులు కలిగిన ప్రతి పేదవారికి ఉపాధి హామీ పనులు అమలు చేయిస్తున్నారని, అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ చాలీ చాలని జీతాలతో పని చేస్తున్నారని, ప్రభుత్వాలు మారిన వీరి బతుకులు మారలేదని వారు వాపోయారు. గత ప్రభుత్వం ఫీల్డ్ అసిస్టెంట్‌లను నిర్లక్ష్యం చేసిందని, ఏ సమస్య పరిష్కారం చేయకుండా, పైగా 4779 ద్వారా మాండేసు లెక్కించి పర్సంటేజ్ ప్రకారం జీతాలు ఇచ్చే పరిస్థితి తెచ్చిందని, దీనివల్ల వేతనాలు తగ్గిపోయి 8700 నుంచి 11,500 మధ్య మాత్రమే వేతనాలు పొందుతున్నారని, 18 సంవత్సరాలు పనిచేసిన వీరికి రూ 10 వేలు కూడా వేతనం ఇవ్వడం లేదని వారు బాధ వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో జీతాలు పెంచుతామని ఉద్యోగ భద్రత కల్పిస్తామని, మేనిఫెస్టోలో హామీ ఇచ్చిందని, 11 నెలలు గడుస్తున్నా వేతనాలు పెంచకపోవడం బాధాకరమైన విషయమని తక్షణమే కాంగ్రెస్ ప్రభుత్వం వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఇందులో యూనియన్ జిల్లా అధ్యక్షులు అంజయ్య, చంద్రశేఖర్‌గౌడ్, హుస్సేన్‌అప్ప, వెంకట్‌నాయక్, రాజ్‌కుమార్, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్‌లో సమావేశమైన ఫీల్డ్ అసిస్టెంట్లు

# రైతులను దగా చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం

**ఆత్మకూరు అక్టోబరు 28 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన వెంటనే రైతాంగ సమస్యలన్నిటిని పరిష్కరిస్తామని స్పష్టమైన హామీ ఇచ్చినప్పటికీ పది నెలలు దాటుతున్న రైతులను దగా చేస్తుందని అచలభారత ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్ రామచందర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రైతుల సమస్యలు పరిష్కరించాలంటూ సోమవారం రోజు ఆత్మకూరు పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 2 లక్షల రూపాయల రుణమాఫీ సంపూర్ణంగా చేశామని ఒవైపు రాష్ట్ర ముఖ్యమంత్రి సాక్షాత్తు ప్రకటిస్తున్నప్పటికీ మంత్రి వర్గంలోని వ్యవసాయ శాఖ మంత్రి మాత్రం ఇంకా 22లక్షల మందికి రుణమాఫీ చేయాల్సి ఉందని స్పష్టంగా పత్రికాముఖంగా తెలియపరచడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. రైతులకు రైతు భరోసా నిధులను విడుదల చేయకుండా పంటలకు అన్నింటికీ బోనస్ ఇస్తామని చెప్పి ప్రస్తుతం మాత్రం సన్న రకానికి మాత్రమే బోనసులు ఇస్తామని ప్రకటించడం రైతులను మోసం చేయడమేనని ఆయన తీవ్రస్థాయిలో ఆరోపించారు. పోడు భూములకు 2006 అటవీ హక్కు చట్టం ప్రకారం అర్హులందరికీ పట్టాలు ఇవ్వాలని ఎన్నికల సమయంలో కేవలం 100 రోజుల్లోనే సమస్యలు అన్నిటిని పరిష్కరిస్తామని ప్రస్తుతం 300 రోజులు దాటుతున్న హామీలను గాలికి వదిలేసి రైతుల దృష్టి మరలించేందుకు ప్రభుత్వం కుట్టిల ప్రయత్నాలు చేస్తుందని ఆయన ఆరోపించారు. రుణమాఫీలు పరిస్థితి ఏదైతే రైతు బరోసా పంటలకు బోనసు రైతు భీమా పంటల భీమా గురించి కనీసం ఊసే లేకపోవడం పెండింగ్లో ఉన్నటువంటి ధరణి సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేయడం రాష్ట్ర ప్రభుత్వానికి తగదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి రైతుల సమస్యలపై దృష్టి సారించి పరిష్కరించేందుకు తక్షణమే చర్యలు చేపట్టాలని లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. అనంతరం ఆత్మకూర్ తహశీల్దార్ చాంద్ పాషాకు సమస్యలతో కూడిన వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో అచలభారత ప్రగతి శీల రైతు సంఘం వనపర్తి జిల్లా అధ్యక్షులు రాజన్న, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు రాజు ,ప్రసాద్ ,కురుమన్న, మనివర్దన్ ,వెంకటయ్య, వెంకటన్న, లక్ష్మన్న ,సామేలు తదితరులతో పాటుగా పలు రైతులు పాల్గొన్నారు.




ప్రగతిశీల రైతు సంఘం ఆధ్వర్యంలో ఆత్మకూర్ తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

### ప్రగతిశీల రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి...

# నిబంధనలు ఉల్లంఘిస్తే జైలుకే

### డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో నలుగురికి జరిమానా జైలుశిక్ష.. ట్రాఫిక్ సిఐ భగవంతురెడ్డి వెల్లడి

**మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 28 ప్రభాతవార్త :** డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ఇకమీదట మరింత కఠినతరం చేయనున్నట్లు ట్రాఫిక్ సిఐ భగవంతురెడ్డి తెలిపారు. జిల్లా ఎస్పీ డి.జానకి ఆదేశాల మేరకు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ భగవంతురెడ్డి, సిబ్బంది మహబూబ్‌నగర్ టౌన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో ఐదు గురు పట్టుబడగా వారిని కోర్టులో హాజరు పరిచారు. సెకండ్ జెఎఫ్ సిఎం జడ్జి శివధర్ ఒకరికి రూ. 2 వేలు, ముగ్గురికి రూ.3 వేల చొప్పున మొత్తం రూ. 13 వేల నగదు జరిమానా విధించగా మరొకరికి 2 రోజుల జైలుశిక్షా, రూ. 2 వేల నగదు జరిమానా విధించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో దొరికిన వారిపై చర్యలు తీసుకునే క్రమంలో, ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ భగవంతురెడ్డి మాట్లాడుతూ మద్యం సేవించి వాహనం నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువుతాయన్నారు. ఇది వాహనదారులనే కాకుండా ప్రజల ప్రాణాలకు కూడా ప్రమాదం కలిగిస్తుందని, అందుకే డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను కఠినంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ఇలాంటి కేసుల్లో ముందుగా వాహనదారులకు అవగాహన కల్పించేందుకు సేఫ్టీ నిబంధనలను ఖచ్చితంగా పాటించడానికి సూచనలు చేస్తామని, కానీ నిబంధనలు ఉల్లంఘించిన వారికి చట్టపరమైన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు.



డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులు

# 21'వ అఖిల భారత పశుగణన గోడ పత్రికను ఆవిష్కరణ

**గద్వాల, అక్టోబరు 28 ప్రభాతవార్త:** సోమవారం ఐడిఓసి సమావేశం హాల్ నందు పశు సంవర్ధక శాఖ ఏర్పాటు చేసిన పశుగణన కార్యక్రమ గోడప్రతులను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 21వ అఖిల భారత పశుగణన తెలంగాణ సర్వే కార్యక్రమం జిల్లాలో ఈ నెల 25 నుండి ఫిబ్రవరి 28 2025 వరకు కొనసాగుతుందని అన్నారు. ఈ ప్రక్రియలో ఆవులు, గేదెలు, గొర్రెలు, కోళ్ళు , మేకలు, ఇతర జంతువుల సమాచారాన్ని డిజిటల్ పద్ధతిలో మొబైల్ అనువర్తనం ద్వారా నిక్షిప్తంగా చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని 12 మండలాలకి గాను, ఒక నోడల్ ఆఫీసర్, 12 మంది సూపర్‌వైజర్లు, 44 మంది ఎన్యుమేరేటర్లు కలిసి జిల్లాలోని ప్రతి నివాస గృహన్ని సందర్శించి పశుఘనణ వివరాలు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు. ఇట్టి వివరాల సేకరణలో కచ్చితమైన సమాచారాన్ని అందించాలన్నారు. పశుగణన వివరాల ద్వారా మాంసం, గుడ్లు, పాల ఉత్పత్తులు గుణించి పశుసంవర్ధక రంగాభివృద్ధికి ప్రభుత్వం ప్రణాళికలు చేసుకోవడానికి తోడ్పడుతుందని అన్నారు. తద్వారా భారత దేశ స్థూల జాతీయ ఉత్పత్తి పెంచడానికి దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టరఋ్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, ఆర్‌డిఓ రామచందర్, పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, మత్స్య శాఖ అధికారి షకీలా భాను, అర్డబ్ల్యుఎస్‌ఏ.ఈ శ్రీధర్‌రెడ్డి, వైద్యులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



గోడపత్రికను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ సంతోష్

# వ్యవసాయరంగం లీగల్ చట్టాలపై అవగాహన సదస్సు

**దేవరకద్ర,అక్టోబరు28 ప్రభాతవార్త:** దేవరకద్రలో సోమవారం వ్యవసాయరంగానికి సంబందించిన లీగల్ చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు.స్థానిక రైతువేదికలో సోమవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో లీగల్ సర్వీసెస్ అథారిటి నుండి సీనియర్ సివిల్ న్యాయమూర్తి డి.ఇందిర (డిఎస్‌ఎల్‌ఏ కోర్టు) పాల్గొన్నారు.ఈ సందర్భంగా సదస్సును ఉద్దేశించి ఆమె ప్రసంగించారు.రైతులు భూతగాదాలకు సంబందించిన సమస్యలు,వాటి పరిష్కారాలు,సాగు భూమిలో బోర్లు వేసుకొనేందుకు తీసుకోవాల్సిన అనుమతుల గురించి రైతులకు వివరించారు.అలాగే రైతుల సాధారణ సమస్యలను అడిగి వాటిని నివృత్తి చేశారు.రైతులు కోర్టులకు వెళ్ళకుండా లోక్ అదాలత్ చట్టాన్ని ఆశ్రయించి ఎలాంటి లాయర్ ఫీజు,ప్రొసెసింగ్ రుసుములు లేకుండా పిటీషన్ వేసి పరిష్కరించుకొనే సదుపాయాలు ఉన్నాయని రైతులకు వివరించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయశాఖ సహాయ సంచాలకులు యశ్వంత్‌రావు,ఏఓ రాజేందర్ అగర్వాల్,ఎస్‌ఐ నాగన్నలతో పాటు వ్యవసాయవిస్తరణ అధికారులు.ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ న్యాయమూర్తి ఇందిర

# డిసెంబర్ 9 నాటికి పూర్తిస్థాయిలో రుణమాఫీ..

**ఆత్మకూరు అక్టోబరు 28 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు రైతాంగానికి ఇచ్చినటువంటి హామీలలో భాగంగా డిసెంబర్ 9 నాటికి రెండు లక్షల రూపాయల వరకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయడం జరుగుతుందని కాంగ్రెస్ అనుబంధ సంగమైన కిసాన్ సెల్ వనపర్తి జిల్లా అధ్యక్షులు వేముల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం ఆత్మకూరులోని ప్రభుత్వ అతిథి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రైతుల సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్న రేవంత్ ప్రభుత్వం పై టీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరాటం కోసం మాత్రమే పోరాటాలు నిర్వహించడం సిగ్గుచేటయిన విషయమని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వం పది సంవత్సరాల పాటు పాలించి రైతులకు పూర్తిస్థాయిలో రుణమాఫీ చేయకుండా కేవలం 25 శాతం మందికి మాత్రమే రుణమాఫీ వర్తింపజేసి ప్రస్తుతం నీతులు వల్లించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం నుండి రైతాంగానికి విడుదలైనటువంటి 2500 కోట్ల నిధులను పక్కదారి మళ్లించి కాంట్రాక్టర్లకు చెల్లించిన ఘనత టిఆర్ఎస్ ప్రభుత్వానికి దక్కిందని ఆయన ఎద్దేవా చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రైతుల సంతోషం వ్యక్తం చేస్తున్న సందర్భంలో టిఆర్ఎస్ పార్టీ మాత్రం తన ఉనికి కాపాడుకునేందుకు జిల్లాల వారీగా ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ప్రకటించడం వారి నీతిమాలిన చర్యకు ఉదాహరణగా ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న మంచిని గుర్తించి ప్రతిపక్ష పార్టీ పాత్ర పోషించి ప్రభుత్వానికి సలహాలు ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.రైతులకు కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ప్రజలకు ఇచ్చినటువంటి ఆరుగ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం దశలవారీగా అమలు చేయచూస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు మనివర్ధన్ రెడ్డి, గణేష్,నాగేష్, కాజా,షంషీర్, వెంకటన్న తదితరులతో పాటుగా పలువురు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి

## కమిషనర్‌కు వీడ్కోలు సన్మానం..

**భూత్పూర్,అక్టోబరు 28,ప్రభాతవార్త:** బదిలీపై వెళ్తున్న భూత్పూర్ కమిషనర్ సురేందర్‌రెడ్డికి మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్ గౌడ్,ఫ్లోర్ లీడర్ తూము శ్రీనివాస రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు టి మురళిధర్‌గౌడ్ మున్సిపల్ కార్యాలయంలో సోమవారం వీడ్కోలు పలికారు.కమిషనర్‌ను పూలమాలలు, శాలువలతో ఘనంగా సత్కరించారు,ఈ సందర్భంగా చైర్మన్ బస్వరాజ్‌గౌడ్ మాట్లాడుతూ కమిషనర్‌గా సురేందర్‌రెడ్డి కొద్ది కాలమే పనిచేసినా అందరిలో కలిసి మెలిసి కలుపుగోరుతనంగా మెలిగారని పేర్కొన్నారు.వర్క్ మైండెడ్‌గా పనిచేసే తత్వమున్న సురేందర్‌రెడ్డి అనతికాలంలోనే బదిలీ కావడం కొంత బాధగా ఉన్నప్పటికి ఆయన ఎక్కడ పనిచేసినా మంచిపేరు తెచ్చుకోవాలని ఆశించేవారిలో తానొకడినని అన్నారు.



## రూ.2050 ధర పలికిన హంస

**దేవరకద్ర,అక్టోబరు 28 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు సోమవారం రైతులు 225 కింటాళ్ళ హంస ధాన్యాన్ని విక్రయానికి తీసుకవచ్చారు.వీటికి అత్యధికంగా కింటాల్‌కు రూ.2050 ధర పలికింది.అతి తక్కువగా రూ.1854 ధర పలికింది.అలాగే 640 కింటాళ్ళ ఆర్ఎన్ఆర్ ధాన్యాన్ని రైతులు విక్రయానికి తీసుకవచ్చారు.వీటికి అత్యధికంగా కింటాల్ ధాన్యానికి రూ.2301 ధర పలికింది.అలాగే అతి తక్కువగా రూ.2009 ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

## శివ మండల దీక్ష గోడ పత్రిక ఆవిష్కరణ

**కల్వకుర్తి, అక్టోబరు 28 ప్రభాతవార్త:**కార్తీక మాసం ప్రారంభం కానున్న నేపథ్యంలో శివ భక్తులకు మండల దీక్ష గోడ పత్రికను సోమవారం కల్వకుర్తి పట్టణంలోని పాలమూరు చౌరస్తాలో వైఆర్ ఆర్ కాంప్లెక్స్‌లో మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. నవంబర్ 2వ తేదీ నుంచి డిసెంబర్ 11వ తేదీ వరకు శివ మండల దీక్షలు కొనసాగుతాయని గురుస్వామి ఆనంద్‌గౌడ్ తెలిపారు. అదే విధంగా 3వ తేదీ నుంచి 10వ తేదీ వరకు నిత్య అన్నప్రసాద వితరణ కార్యక్రమం సుభాష్‌నగర్ కాలనీలో ఉన్న లక్ష్మి పద్మావతి వెంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో రిషి, రాజు, సాయి శ్రీకాంత్, చరణ్ తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర మంత్రి పొంగులేటికి

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యేలు

**గద్వాల అక్టోబరు 28 ప్రభాతవార్త:** హైదరాబాదులో మినిస్టర్ క్వార్టర్స్ నందు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ, సమాచార శాఖ, గృహనిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదినం సందర్భంగా గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పాటు ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు మెగారెడ్డి, శంకర్, మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించారు.

## గర్భవతులు మాతా

## శిశు సంరక్షణ పై దృష్ట పెట్టాలి...

### వైద్యాధికారి రాజశేఖర్...

**వీపనగండ్ల అక్టోబరు, 28 ప్రభాతవార్త:** గర్భవతులు మాతా సంరక్షణపై ఆశలు ఏఎన్ఎంలు నర్సులు దృష్టి పెట్టాలని డాక్టర్ రాజశేఖర్ వైద్యాధికారి కోరారు. నెలవారీ సమీక్ష సమావేశం సోమవారం నాడు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైద్యసిబ్బంది కి నెలవారిగా చేయవలసిన టార్గెట్స్ పూర్తిచేయాలని చేయనివారు సకాలంలో పూర్తి చేయాలని, గర్భవతుల,మాత శిశుసంరక్షనపై ఎల్లవేళలా అందుబాటులో వుండాని,ఆయన తెలిపారు.సీజనల్లా వ్యాధులపట్ల అప్రమత్తముగా ఉంటూ,డ్రైడే యాక్టివిటీ వారానికి మంగళవారం,శుక్రవారం నిర్వహించాలని వివరించారు.ఈకార్యక్రమంలో ఆయుష్ డాక్టర్స్ హేమవర్దన్, శ్వేత, కరుణశ్రీ, భాగ్యశ్రీ కేశవులు ఎచ్ఈ, దాయమని సిఎచ్ఓ, కలమ్మా, విజయకుమారి ఎచ్ఎస్, జహంగీర్ ఎమ్‌పిఎచ్ఎ, ఎఎన్ఎమ్ఎస్ పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే తూడి మేఘరెడ్డి

**వనపర్తి టౌన్ అక్టోబరు 28, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రరెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మాత్యులైన పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి జన్మదిన సందర్భంగా సోమవారం వనపర్తి ఎమ్మెల్యే తూడిమేఘరెడ్డి హైదరాబాదులోని మినిస్టర్స్ క్వార్టర్స్‌లో కలిసి మంత్రి కి ప్రత్యేక జన్మదిన శుభాకంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన మంత్రివర్యులు వనపర్తి ఎమ్మెల్యేకి ధన్య వాదాలు తెలియజేస్తూ వనపర్తి నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు తనవంతు కృషి చేస్తానని, సహకారం అందిస్తానని, మంత్రివర్యులు పేర్కొన్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



మంత్రికి పుష్పగుచ్చం శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే

## జడ్చర్ల కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన లక్ష్మారెడ్డి

### స్వాగతం పలికిన కమిషనర్ సొంటె రాజయ్య

**జడ్చర్ల, అక్టోబరు 28 ప్రభాతవార్త:** జడ్చర్ల నూతన మున్సిపల్ కమిషనర్‌గా సోమవారం లక్ష్మారెడ్డి బాధ్యతలు చేపట్టారు. వడ్డేపల్లి కమిషనర్‌గా విధులు నిర్వర్తిస్తున్న లక్ష్మారెడ్డి బదిలీపై జడ్చర్లకు వచ్చారు. ఈ మేరకు లక్ష్మారెడ్డికి కమిషనర్ సొంటె రాజయ్య స్వాగతం పలికారు. మొక్కను బహూకరించి బాధ్య తలు అప్పజెప్పారు. ఈ సందర్భంగా జడ్చర్ల కమిషనర్ సొటే రాజయ్య, వడ్డేపల్లి కమిషనర్‌గా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిషనర్ లక్ష్మారెడ్డిమాట్లాడుతూ జడ్చర్లమున్సిపాలిటీ చెత్త రహిత, పారిశుద్ధ్య మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ప్రతి ఒక్క రూ తమ చుట్టూ ఉండే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.



నూతన కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన లక్ష్మారెడ్డికి మొక్కను అందజేస్తున్న కమిషనర్ రాజయ్య

## వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి నిరంతర కృషి

**నారాయణపేట టౌన్, అక్టోబరు 28 ప్రభాతవార్త:** వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి లక్ష్యాన్ని మార్కెట్ కమిటి ఛైర్మన్ కోణంగేరి హనుమంతు ఆధ్వర్యంలో నూతన కమిటి మొదటి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తనపై నమ్మకముంచి ఈ కమిటీలో అవకావం కల్పించినందుకు ఎమ్మెల్యే పర్ణికరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మార్కెట్ యార్డుకు సంబంధించిన అభివృద్ధి పనుల గురించి, రైతులకు కల్పించాల్సిన సౌకర్యాలు సహకారాల గురించి చర్చించారు. సమావేశంలో కమిటి సభ్యులు, మార్కెట్ యార్డు అధికారులు పాల్గొన్నారు.



నూతన కమిటీ సమావేశం నిర్వహిస్తున్న దృశ్యం

## సిపిఎం మూడవ జిల్లా మహాసభ లోగో ఆవిష్కరణ

**వీపనగండ్ల అక్టోబరు28 నప్రభాతవార్త :** సిపిఎం వీపనగండ్ల మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీ మండల కార్యాలయంలో జిల్లా 3 వ మహాసభ లోగోను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు తూముకుంట భాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ సిపిఎం వనపర్తి జిల్లా మూడో మహాసభలు వీపనగండ్ల మండల కేంద్రంలో నవంబర్ 10,11 వ తేదీల్లో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పదో తేదీన బహిరంగ సభకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ తమ్మినేని వీరభద్రం హాజరవుతున్నట్లు వారు తెలిపారు. ఈ మహాసభలో జిల్లాలో ప్రజల కార్మికులు, రైతులు, కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించడం జరుగుతుంది. కేంద్ర బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినే నిత్యవసర ధరలు విపరీతంగా పెంచడం జరిగింది. దీనివల్ల సాధారణ ప్రజానీకం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రైతులకు కనీస మద్దతుల్లో చట్టం చేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల సందర్భంగా అందరికీ రుణమాఫీ చేస్తామని చెప్పిన నేటి వరకు చేయడం లేదు. రైతు భరోసా కూడా అమలు కావడం లేదు. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ లను వెంటనే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఎం, మండల కార్యదర్శి డిబాల్‌రెడ్డి, సీనియర్ నాయకులు పెద్ద కాజా, సిహెచ్ వెంకటయ్య, నాయకులు, మురళి, ఆశన్న, ఈశ్వర్, వెంకటేశ్వర్లు గౌడ్, మందపురం నరసింహ, రామన్ గౌడ్, నరసింహ, రామకృష్ణ, నవీన్ పాల్గొన్నారు.



సిపిఎం మూడవ మహాసభ లోగోన ఆవిష్కరిస్తున్న నాయకులు

## ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

### తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) మండలాధ్యక్షులు సతీష్‌కుమార్

**లింగాల, అక్టోబరు 28 ప్రభాతవార్త :** ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) మండలాధ్యక్షులు సతీష్‌కుమార్ అన్నారు. సోమవారం లింగాల మండల కేంద్రంలోని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం మండలశాఖ ఆధ్వర్యంలో ధర్మాగ్రహ దీక్షలో భాగంగా తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తపస్ మండలాధ్యక్షులు సతీష్‌కుమార్ మాట్లాడుతూ ఉపాధ్యాయ, ఉద్యోగుల పెండింగ్ 4 డిఎలు, పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని, పీఆర్సీ నివేదికను వెంటనే ఆమోదించి అమలు చేయాలని కోరారు. ఉపాధ్యాయుల సమస్యలను సత్వరమే పరిష్కరించనిచో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఉద్యమబాట చేపడతామని అన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రమేష్, శ్రీనివాసులు, రఘునాథ్ తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌కు వినతి పత్రం ఇస్తున్న తపస్ మండల శాఖ

## ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులుగా మాస్టర్ అబ్దుల్ నబీ

**కొత్తకోట అక్టోబరు 28 ప్రభాతవార్త :** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ఆదివారం ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా నూతన ఉషూ అసోసియేషన్ కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రాష్ట్ర జాయింట్ సెక్రటరీ అబ్జర్వర్ ఇమ్రాన్, రాష్ట్ర ట్రెజరర్ పరమేష్, బాలరాజ్, చిన్న వీరయ్య వీరి ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా స్థాయి ఉషూ అసోసియేషన్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ గా అబ్దుల్ నబీ, లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మాస్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఉషూ ప్రతి విద్యార్థినికి నేర్పించి వారిని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో పథకాలు సాధించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. నాకు సహకరించిన నా విజయానికి తోడ్పడిన నా గురువు మాస్టర్ జాంగిర్ పాషా ఖాద్రి, ఉమ్మడి జిల్లా ఆల్ మాస్టర్స్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా గాడ్స్ ఆన్ వారియర్స్ చోటు ఖాన్ కరాటే అకాడమీ మాస్టర్స్ ఎంఏ ఇఫ్తార్, రఫ్ యుల్లా ఖాద్రీ, వెంకటేష్, జి హరీష్ యాదవ్, జాఫర్, సాదిక్, జి పరమేష్, ఎండి ఇంతియాజ్, బి కురుమూర్తి యాదవ్, అరవింద చారి, మంజునాథ్, జే సుమ, అనిత, ఎండి జాంగిర్, పృథ్వీరాజ్ పలువురు మాస్టర్ ని అభినందించారు.




వైస్ ప్రెసిడెంట్‌గా నియామక పత్రాన్ని అందుకుంటున్న మాస్టర్

## పెండింగ్ బిల్లు చెల్లించాలంటూ తహసీల్దార్‌కు వినతి

**ఉప్పునుంతల, అక్టోబరు 28 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, తెలంగాణ విద్యాశాఖ వారు వెంటనే పెండింగ్‌లో ఉన్న మెడికల్ బిల్లులు, జిపిఎఫ్ తదితర బిల్లును వెంటనే విడుదల చేయాలంటూ సోమవారం మండల కేంద్రమైన ఉప్పునుంతల తహసిల్దార్ కార్యాలయం వద్ద తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) ఆధ్వర్యంలో ధర్మాగ్రహ దీక్షా శిబిరం నిర్వహించారు. అనంతరం దీక్షలో పాల్గొన్న పలువురు ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఉపాధ్యాయ, ఉద్యోగుల పెండింగ్‌లో ఉన్న 4 డీఏలు, పెండింగ్‌లో ఉన్న మెడికల్ బిల్లులు, జిపిఎఫ్, పార్ట్‌ఫైనల్, పదవి విరమణ బెనిఫిట్స్, సంబంధిత సెలవుల సరెండర్‌లను వెంటనే మంజూరు చేయాలని, పిఆర్‌సి నివేదికను వెంటనే ఆమోదించి అమలు చేయాలంటూ పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని స్థానిక తహసిల్దార్ కేశవ్‌కు అందజేశారు. కార్యక్రమంలో తపస్ జిల్లా కార్యదర్శి జగదీష్, రాజేష్, మల్లారెడ్డి, అశోక్, చంద్రశేఖర్, ప్రభాకర్‌రెడ్డి, నర్మద, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.



## ముంబై కాంగ్రెస్ అభ్యర్థి అస్లాంషేక్ నామినేషన్‌లో దేవరకద్ర ఎమ్మెల్యే

**దేవరకద్ర, అక్టోబరు 28 ప్రభాతవార్త:** మహారాష్ట్ర ఎన్నికల్లో భాగంగా ముంబైలో సోమవారం మలద్‌వెస్ట్ అసెంబ్లీ నియోజ కవర్గ అభ్యర్థి అస్లాంషేక్ నామినేషన్ కార్యక్రమంలో మహబూ బ్‌నగర్ జిల్లా తరపున దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అస్లాం షేక్‌ను ఎమ్మెల్యే పూలమాల వేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

## డయేరియా, ఎనిమియా ముక్తభారత్ గోడపత్రికను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

**గద్వాల అక్టోబరు 28 ప్రభాతవార్త:** సోమవారం ఐడిఓసి సమావేశం హాల్ నందు వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గోడపత్రికను అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగ్ రావు, జిల్లా అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, డయేరియా పోస్టర్స్ అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు, బస్తీ దవఖానాలకు, సబ్ సెంటర్లకు, జిల్లా ఆసుపత్రికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ద్వారా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈ పోస్టర్ల ద్వారా ప్రజలకు నీళ్ల విరోచనాల వ్యాధి గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఎనిమియా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా గోడపత్రికలను అన్ని తరగతుల వారీగా ప్రభుత్వ పాఠశాలలు, ప్రైమరీ స్కూల్స్‌కి, అప్పర్ ప్రైమరీ స్కూల్స్ కి హై స్కూల్స్‌కి , విద్యాశాఖ ద్వారా పంపిస్తున్నామని ఈ పోస్టర్స్‌లను ఉపాధ్యాయులు తీసుకుని విద్యార్థులకు రక్తహీనత ఎనిమియా రాకుండా ఎలా నివారించుకోవాలో అనే విషయం గురించి అవగాహన కల్పించాలని అన్నారు. అదే విధంగా విద్యార్థులు తీసుకోవాల్సిన పౌష్టికాహారం, మంచి అలవాట్లపై అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు, బస్తీ దవఖానాలకు అర్బన్ సెంటర్లకు సరఫరా చేస్తున్నామని, ఈ పోస్టర్స్ ద్వారా వైద్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది విద్యార్థులకు, ప్రజలకు పోషకాహారం, పరిసరాల పరిశుభ్రత ఐరన్ అండ్ పోలిక్ యాసిడ్ మాత్రలు వయసు ప్రకారం డోస్ ప్రకారము ఎలా వేసుకోవాలో అనే విషయాల గురించి విద్యార్థులకు అవగాహన కలిగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డా.సిద్దప్ప ఆర్.డి.ఓ రామచందర్, జిల్లా సంక్షేమ శాఖల అధికారిని సుధారాణి, ప్రోగ్రామ్ ఆఫీసర్లు, వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.



## మహిళలు స్వయం శక్తితో ఎదగాలి

### -నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, అక్టోబరు 28 ప్రభాతవార్త:** మహిళలు స్వయం శక్తితో ఆర్థిక ప్రయోజకులుగా మారి అన్ని రంగాల్లో రాణించాలని ఎమ్మెల్యే డాక్టర్ కూచకుళ్ల రాజేష్‌రెడ్డి కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పాత కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన ఇందిర మహిళా శక్తి శ్రీ శక్తి క్యాంటీన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మహిళా సాధికారత కోసం పనిచేస్తుందని వివరించారు. మహిళలకు రక్షణగా నిలించేందుకు ఆర్థిక ప్రయోజనాలు కల్పించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం మహిళలకు ఉచితంగా బస్సు సౌకర్యం కల్పించడంతో పాటు రూ.500లకే గ్యాస్‌సిలిండర్ పథకాన్ని అమలు చేయడం జరుగుతుందని, రాబోయే రోజుల్లో మరిన్ని పథకాలను మహిళలకు అందించేందుకు కృషి చేస్తుందన్నారు. పావులా వడ్డీకే రుణాలు అందించే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. మహిళా శక్తి శ్రీశక్తి క్యాంటీన్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యేను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు, మహిళా సంఘాల నాయకులు తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్యేను సన్మానిస్తున్న దృశ్యం

## ప్రజలకు నష్టం కలిగించే పని కాంగ్రెస్ పార్టీ చేయదు

### ■కాంగ్రెస్ అధ్యక్షులు వై.విద్యాసాగర్‌గౌడ్

**కోయిల్‌కొండ, అక్టోబరు28 ప్రభాతవార్త:** ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేందుకు టిఆర్ఎస్ పార్టీ నేతలు మూడ అంశాన్ని తెరపైకి తెచ్చారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వై.విద్యాసాగర్‌గౌడ్ అన్నారు. సోమవారం ఆయన మండల కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి మండల కేంద్రమైన కోయిల్‌కొండలో విలేఖరులతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజలకు నష్టం కలిగించే పని ఎప్పుడూ చేయదన్నారు. టిఆర్ఎస్ పార్టీ హయాంలోనే మండలానికి మూడ విస్తరించిందన్నారు. అది తెలియని టిఆర్ఎస్ పార్టీ నేతలు కాంగ్రెస్ పార్టీపై ఆరోపణలు చేయడం తగదన్నారు. మూడాతోనే గ్రామాలు అభివృద్ధి చెందడం జరుగుతుందన్నారు. దీంట్లో ప్రజలకు ఎలాంటి నష్టం జరగదన్నారు. కాంగ్రెస్ ఎపార్టీ తోనే గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందడం ఖాయమన్నారు. మూడాతో కోయిల్‌కొండ మండలం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. మూడాతో మండలంలో వలసలు ఆగి దినదినాభివృద్ధి చెందుతూ కోయిల్‌కొండ మండలం రూపురేఖలు మారిపోవడం ఖాయమన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బండి యాదవ్ కుమార్, నాయకులు పిట్ల శేఖర్, నారాయణరెడ్డి, బండి నాగరాజు, గౌస్, యూనుస్ అలీ, బసిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, సురెందర్‌రెడ్డి, యాదయ్య ముదిరాజ్, భీమయ్య యాదవ్, సందీప్, విట్టల్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న విద్యాసాగర్‌గౌడ్

## ఫిర్యాదుదారుల సమస్యలను చట్టప్రకారం పరిష్కరించాలి

### ■జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

**వనపర్తి అక్టోబరు28 ప్రభాతవార్త :** వనపర్తి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 8 మంది ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత స్టేషన్ ల ఎస్సై లు, సిఐలకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని పరిష్కారానికి సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండాస్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనెల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా ఎస్పీ తెలియజేశారు. ప్రజా సమస్యలపై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నామని తెలియజేశారు. ప్రజావాణిలో మొత్తం 08 ఫిర్యాదులు 4, భూతగాదాలకు సంబంధించిన ఫిర్యాదులు 4, పరస్పర గొడవలకు సంబంధించిన ఫిర్యాదులు వున్నాయి.



ఫిర్యాదుదారుల సమస్యను వింటున్న జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

## జోగులాంబ గద్వాల జిల్లా క్షేత్రస్థాయిలో ముగిసిన ట్రైనీ సివిల్ సర్వీసెస్ అధికారుల పర్యటన

**గద్వాల అక్టోబరు 28 ప్రభాతవార్త:** సోమవారం ఐడిఓసి కాన్ఫరెన్సు హాల్ నందు ఆల్ ఇండియా సర్వీసెస్ ఏఐఎస్, సెంట్రల్ సివిల్ సర్వీసెస్ సిసిఎస్ 25 మంది శిక్షణాధికారులతో జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ సమావేశం నిర్వహించారు. గత వారం రోజులుగా జిల్లాలో క్షేత్రస్థాయిలో పర్యటించి వివిధ ప్రభుత్వ పథకాలు, గ్రామాల్లో జరిగే కార్యక్రమాలు, ఇతర ప్రభుత్వ విభాగాల తమ పరిశీలన ఫలితాలను అనుభవాలను కలెక్టర్‌కు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులను అభినందిస్తూ, ఈ అనుభవాలు మీ భవిష్యత్తు ఉద్యోగ జీవితంలో ఉపయోగపడతాయని, ప్రజాసేవ కోసం ఇది మంచి శిక్షణగా నిలుస్తుందని అన్నారు. అలాగే శిక్షణాధికారులు మాట్లాడుతూ గ్రామాల్లో జరుగుతున్న ప్రభుత్వ పథకాలు, పురపాలక సంస్థల పనితీరు, పాఠశాలలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు గద్వాల్ జిల్లాలోని చేనేత పరిశ్రమ ఆలయాలు, మార్కెటింగ్, ఉపాధి అవకాశాలు, ప్రసాద్ పథకం, మహిళా శక్తి పథకాలు లాంటి అంశాలపై తమకు అవగాహన పెరిగిందని అన్నారు. ఈ క్షేత్రస్థాయి సందర్శన ద్వారా స్థానిక సమస్యలు, పథకాల ప్రభావం గురించి మరింతగా తెలుసుకున్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, జెడ్పిసిఈఓ కాంతమ్మ, ట్రైనీ ఆల్ ఇండియా సర్వీసెస్ ఏఐఎస్ సెంట్రల్ సివిల్ సర్వీసెస్‌సిసిఎస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



ట్రైనీ సివిల్ సర్వీసెస్ అధికారులు

## డైరెక్టర్లను సన్మానించిన డిసిసిబి డైరెక్టర్

**ఉప్పునుంతల, అక్టోబరు 28 ప్రభాతవార్త:** అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్‌గా గోపిరెడ్డి రమేష్‌రెడ్డి, శ్రీ ఉమామహేశ్వర దేవస్థాన కమిటి డైరెక్టర్‌గా సిరసనగండ్ల సురెందర్‌రావులు బాధ్యతలు స్వీకరించి మొట్టమొదటిసారిగా ఉప్పునుంతల సింగిల్‌విండో కార్యాలయానికి రావడంతో సోమవారం డిసిసిబి డైరెక్టర్, సింగిల్ విండో ఛైర్మన్ సత్తు భూపాల్‌రావు, మాజీసింగిల్ విండో ఛైర్మన్, ప్రస్తుతం సింగిల్ విండో డైరెక్టర్ మద్దు నరెందర్‌రెడ్డి సిఇఓ కొత్త రవిందర్‌రావులు వారినిశాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. నామినేటెడ్ పదవులు చేపట్టి ప్రజలకు ఎంతో మేలైన సేవలందిస్తారని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. వారికి స్థానిక ప్రాథమిక వ్యవసాయ పరపతి సంగం ఉప్పునుంతల శాఖపూర్తి సహాయసహకారాలు అందిస్తామని హామీఇచ్చారు.



## ఏకలవ్య ఎరుకలి కమ్యూనిటీ హాల్‌కి భూమి పూజ



**పెబ్బేర్, అక్టోబరు28 ప్రభాతవార్త:** పెబ్బేర్ పట్టణ కేంద్రంలోని గాయత్రి కాలనీలో ఎస్టీ కమ్యూనిటీ హాల్ కోసం సోమవారం భూమి పూజ చేసిన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లేల చిన్నారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, ప్రజా సంక్షేమ పథకాలతో ముందుకు పోతూ ప్రజల అభిమానాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పొందుతుందని, వాస్తవాలు లేని అసత్యాలతో బారాస బిజెపి ప్రభుత్వం పబ్బం గడుపుతుందని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములు యాదవ్, శ్రీరంగాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాములు యాదవ్, రాంపురం సహదేవుడు, మాజీ ఎంపిటిసి సభ్యులు మన్యం, కాంగ్రెస్ పార్టీ నాయకులు తోమాలపల్లి కృపాకర్ రెడ్డి, వల్లపు రెడ్డి, మాజీ సర్పంచ్ రాజశేఖర్‌గౌడ్, విజయ్‌గౌడ్, వెంకట్ రెడ్డి, దేవన్న, ఏకలవ్య ఎక్కడ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ధర్మయుద్ధ మహాసభకు భారీగా తరలిరావాలి

**మూసాపేట, అక్టోబరు28 ప్రభాతవార్త :** మండల పరిధిలోని సంకలమద్ది అంబేద్కర్ విగ్రహం దగ్గర ఈనెల 30వ తేదీన జడ్చర్లలో జరిగే మాదిగల ధర్మయుద్ధ మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుల ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. 30 సంవత్సరాల ఆకాంక్ష, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం తెలంగాణ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తున్నందున నిరసనగా ఈనెల 30న జడ్చర్లలో చంద్ర గార్డెన్‌లో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ధర్మయుద్ధ మహాసభను నిర్వహిస్తున్నామని మాదిగలు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ మహాసభ విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మండల ఎమ్మార్పీఎస్ నాయకులు సురెందర్ మాదిగ, జిల్లా నాయకులు ఎం. శ్రీరాములు, వి.ఖాదరయ్య, టి.రాజు, కుంటి కేశవులు, ఎం.రాములు, రాజనర్సింహ, ఎం.చంద్రశేఖర్, కె. శేఖర్, కె. అంజయ్య, డి.ఆంజనేయులు, ఎం.కరుణాకర్, ఎం.లక్ష్మయ్య, కృష్ణయ్య, ఖాదర్ పాల్గొన్నారు.

## ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

**నారాయణపేట టౌన్, అక్టోబరు 28 ప్రభాతవార్త:** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని పేట జిల్లా ట్రైనింగ్ కలెక్టర్ గరిమా నరుల అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను ట్రైనీ కలెక్టర్‌కు విన్నవిస్తూ 25 అర్జీలు సమర్పించారు. కాగా అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ట్రైనీ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, ఆర్డీఓ మధుమోహన్, ఏఓ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చెరువులలో చేపపిల్లల్ని వదిలిన మండల కాంగ్రెస్ అధ్యక్షుడు

**భూత్పూర్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** భూత్పూర్ మండలం మొల్గర, కప్పెట గ్రామాలల్లోని చెర్వులలో సోమవారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కేసిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి చేపపిల్లల విత్తనాలను వదిలారు. జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నర్సింహ్మారెడ్డి, ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాసులు, రైతులు, మత్స్య కారులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలి

**ఉప్పునుంతల, అక్టోబరు 28 ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలకు అధిక సంఖ్యలో విద్యార్థులు చేరేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాధికారి చంద్రశేఖర్ సూచించారు. సోమవారం మండల కేంద్రమైన ఉప్పునుంతల గ్రామ పంచాయతీ శివారు గ్రామమైన కొత్తరాంనగర్ పాఠశాలను ఎంఈఓ సందర్శించారు. పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించారు. అపరిశుభ్రత లేకుండా చూడాలని, పాఠశాలకు గ్రామంలో ఉన్న విద్యార్థులను, వారి తల్లిదండ్రులను ఒప్పించి పాఠశాలలో చేర్పించేందుకు కృషి చేయాలని వారికి సూచించారు.

## నేడు బిఆర్ఎస్ పార్టీ రైతు నిరసన కార్యక్రమం

**వనపర్తి టౌన్ అక్టోబరు 28 ప్రభాతవార్త:** వనపర్తిలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ఆధ్వర్యంలో రైతు నిరసన కార్యక్రమానికి మరికుంట సమీప ప్రాంతంలో భారీగా ఎత్తున బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ముమ్మరంగా ఏర్పాట్లను చేస్తున్నారు. నేడు రైతు నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తన్నీరు హరీష్ రావు పాల్గొంటున్నారు. రైతు నిరసన కార్యక్రమానికి భారీ ఎత్తున రైతులను సమీరణ చేయడంలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు గ్రామాలనుండి తరలించడానికి వాహనాలను సిద్ధంచేసి పంపించారు. ఈ కార్యక్రమానికి దాదాపుగా 6000 మంది రైతులు హాజరు కాబోతున్నారు అని వచ్చేసరికి సభ ప్రాంగణంలో భారీ ఎత్తున టెంట్లను ఏర్పాటు చేశారు. జిల్లా ఉన్నటువంటి రైతులు రాజకీయ నాయకులు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొంటారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు తెలిపారు.

## నూతన గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**భూత్పూర్, అక్టోబరు 28, ప్రభాతవార్త:** భూత్పూర్ మండలం పోతులమడుగు గ్రామపంచాయతీ పరిధిలోని సూక్యతండాలో మాజీ ఎంపిటీసీ, బీఆర్ఎస్ నాయకుడు రమేష్‌చందర్ నాయక్ నిర్మించిన నూతన గృహప్రవేశ కార్యక్రమానికి దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై గృహవాస్తు పూజ ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యే ఆల వెంట బీఆర్ఎస్ నాయకులు మనెమోని సత్యనారాయణ, మేకల సత్యనారాయణ, మొహ్మద్ సాధిక్, తూము శ్రీనివాస్‌రెడ్డి, రాముఠాథోడ్, ఆకుల వెంకటయ్య, పోలీస్ వెంకట్‌రెడ్డి, బోల వెంకట్రాములు, ఆగిరి సత్యం, బోయిని కృష్ణయ్య, మూష సాయిలు, బాల్‌రెడ్డి, నారాయణరెడ్డి తదితరులున్నారు.

## సీడీసీ చైర్మన్‌కు ఘన సన్మానం

**కొత్తకోట అక్టోబరు 28 ప్రభాతవార్త:** కొత్తకోట మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో కొత్తగా ఎన్నికైనా సీడీసీ చైర్మన్ పాపయ్య గారి చంద్రశేఖర్ రెడ్డి (గొల్లబాబు)ను శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కొత్తకోట గౌడ నాయకులు మాజీ జెడ్పిటిసి వైస్ చైర్మన్ వామన్ గౌడ్, కొత్తకోట గౌడ అధ్యక్షులు వెంకటన్న గౌడ్, కొత్తకోట గౌడ మండల నాయకులు కూల్ డ్రింక్ జనార్దన్ గౌడ్ మార్కెట్ డైరెక్టర్ ఎల్ఓసి కృష్ణ గౌడ్, రాష్ట్ర ఫిలి బోర్డ్ డైరెక్టర్ పబ్బా నరేందర్ గౌడ్, బిజెపి యువ నాయకులు రాచాల చక్రవర్తి గౌడ్, లచ్చ గౌడ్, ఆవులరాఘవేందర్ గౌడ్, శ్యాంసుందర్ గౌడ్, అమడబాకుల మాజీ సర్పంచ్, జనరల్ సెక్రటరీ తిరుపతయ్య గౌడ్, సాయన్న గౌడు, మన్యంగౌడ్, పబ్బుజలంధర్‌గౌడ్, హరికృష్ణ గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, సురేష్‌గౌడ్, వెంకటేష్‌గౌడ్ పాల్గొన్నారు.

## షరీఫ్ ఉత్సవానికి ఆహ్వానం

**పెబ్బేరు అక్టోబరు28 ప్రభాతవార్త:** పెబ్బేరు పట్టణ కేంద్రంలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన షేక్ అలీషా తాతయ్య ఉర్సు 30, 31 తేదీలలో జరిగే కార్యక్రమానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జిల్లేల చిన్నా రెడ్డిని పెబ్బేరు మైనార్టీ సోదరులు సాదరంగా ఆహ్వానించడం జరిగింది. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్, టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములు యాదవ్, రాంపురం సహదేవుడు, మాజీ ఎంపిటిసి సభ్యులు మన్యం కాంగ్రెస్ పార్టీ నాయకులు తోమాపల్లి కృపాకర్ రెడ్డి, వల్లపు రెడ్డి రణధీర్‌రెడ్డి, కౌన్సిలర్ ఎల్లస్వామి సూగురు మాజీ సర్పంచ్ రాజశేఖర్‌గౌడ్, విజయ్ గౌడ్, వెంకట్ రెడ్డి, దేవన్నగౌడ్, రాజునాయక్, కోళ్ల భరత్, పి అనిల్ నరేష్ గంధం అంజి, మైనార్టీ సోదరులు జమే మస్జిద్ కమిటీ అధ్యక్షులు బద్రుద్దీన్ అసద్ ఆఫ్జాల్ ఫాయాజ్ ఖదీర్ సల్మాన్ మహిబూబ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విశ్రాంత, ప్రైవేట్ రంగాల ఉద్యోగులకు ప్రావిడెంట్ ఫండ్ భరోసా

**ఇటిక్యాల, అక్టోబరు28 ప్రభాతవార్త:** విశ్రాంత ఉద్యోగులు ప్రభుత్వంలో అదేవిధంగా ప్రైవేట్ రంగాలలోని సంస్థలలో పని చేస్తున్న ఉద్యోగులకు ప్రావిడెంట్ ఫండ్ అధికారి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఎర్రవల్లి చౌరస్తాలో గల సరస్వతి ఇంటర్నేషనల్ టెక్నో స్కూల్ పాఠశాలల్లో అందులో పని చేస్తున్న ప్రైవేట్ ఉపాధ్యాయులతో ప్రావిడెంట్ ఫండ్ పై హైదరాబాద్ నుండి పీఎఫ్ కార్యాలయం నుండి వచ్చిన అధికారి రామ్మోహన్‌రెడ్డి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వం, ప్రైవేట్ విశ్రాంత ఉద్యోగుల జీవితాలకు కేంద్ర ప్రావిడెంట్ ఫండ్ భరోసా కల్పించి ఆదుకుంటుందని వారికి వివరించారు. పీఎఫ్ సభ్యులకు సంబంధించిన సమస్యల పరిష్కారం కోసం ప్రతినెల 27వ తేదీన జిల్లాల్లో సదస్సు నిర్వహిస్తున్నట్లు ఈ క్యాంపులో ఆన్‌క్లెయిమ్స్ దాఖలు చేయడం, జీవన్ ప్రమాణస్థితి సభ్యుల హెల్ప్‌డెస్క్ తదితర ఫిర్యాదులు పరిష్కారం ఇక్కడే జరుగుతుందని వివరించారు. కార్యక్రమంలో ఈపీఎఫ్ఓ అధికారి శాంతిస్వరూప్, శివకుమార్, పాఠశాల ఛైర్మన్ గోవర్ధన్‌రెడ్డి, డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, కరస్పాండెంట్ మధులికరెడ్డి, ప్రిన్సిపాల్ నందిని కేని, వైస్ ప్రిన్సిపాల్, ప్రసన్నలక్ష్మి, ఉపాధ్యాయులు, పాఠశాల ఉద్యోగులు పాల్గొన్నారు.

## బొందలకుంట పేరు కొనసాగించాలని కలెక్టర్ వినతి


వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

**మక్తల్,అక్టోబరు 28 ప్రభాతవార్త:** మండలంలోని బొందల కుంట గ్రామానికి 2019లో ప్రజాబి. ప్రాయంతో సంబంధం లేకుండా నర్సిరెడ్డి పల్లె అనే పేరును మార్చ డం జరిగిందని, దీంతో రెవెన్యూ రికార్డులు, కార్యాలయం రికార్డుల్లో వేర్వేరు పేర్లు ఉండటం వల్ల తాము తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని తక్షణమే నర్సిరెడ్డి పల్లె పేరు మార్చి బొందలకుంటగా కొనసా గించాలని సోమవారం గ్రామస్తులు జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ వినతిపత్రం అందజేశారు.కార్యక్రమంలో గ్రామస్తులు గాదం వెంకటేష్, అనంతరెడ్డి, జగదీష్, విశ్వనాథ్, షంషేర్ అహ్మద్, రమేష్, నర్సిములు, మన్సూర్, సత్యనారాయణ, చంద్రయ్య, వెంకటయ్య, ఆంజనేయులు, దుప్పల్లి నర్సిములు, కాశిం, శ్రీపాద్ పాల్గొన్నారు.

## బాల్యవివాహాలను జరిపిస్తే కఠినంగా వ్యవహరించాలి



**ఖిల్లా ఘణపురం అక్టోబరు28 ప్రభాతవార్త:** గ్రామాలలో బాల్యవివాహాలను జరిపిస్తే అలాంటి వారిపై కఠిన చర్యతు తీసుకోవాలని ఎంపీడీవో వెంకటాచారి అన్నారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆయా గ్రామాలకు చెందిన ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాల పై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకమైన చర్యలు చేపట్టిందని గ్రామస్థాయిలో పంచాయతీ కార్యదర్శులు గ్రామాలలో జరిగే బాల్య వివాహాలను ఆయా గ్రామాల పెద్దలతో కలిసి అడ్డుకో వాలని సూచించారు. బాలల పై ఎవరైనా వేధింపులకు గురి చేస్తే బాలల పరిరక్షణ కమిటీ వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే బాల్య వివాహాలు బాలల హక్కులను కాపాడ తామని అధికారులందరూ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సుగుణ ఆయా గ్రామాలకు చెంఇన ప్రత్యేక అధికారులు పంచాయతీ కార్యదర్శులు అంగడి టీచర్లు పాల్గొన్నారు.

## కోనో కార్పస్ మొక్కలను వెంటనే తొలగించాలి

◆ ఓబిసి మోర్చా పేట జిల్లా నాయకులు బాల్‌రాజ్ యాదవ్

**నారాయణపేట టౌన్,అక్టోబరు 28 ప్రభాతవార్త:** కోనో కార్పస్ మొక్కలను గుర్తించి వెంటనే తొలగించే కార్యక్రమం చేపట్టాలని ఓబిసి మోర్చా నారాయణపేట జిల్లా నాయకులు బాల్‌రాజ్ యాదవ్ కోరారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రతి గ్రామంలో కోనో కార్పస్ మొక్కలను పెంచడం జరిగింది. కోనో కార్పస్ మొక్కల వల్ల ప్రజలు శ్వాసకోస సంబంధిత వ్యాధులు, అనేక రకాల ఎలర్జీల బారిన పడే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. భూమండలంపై కనీసం పక్షులు వాలని చెట్టు కోనో కార్పస్. దీనివల్ల ప్రజలకే కాకుండా వాతావరణ కాలుష్యానికి కూడా పెనుముప్పు వాటిల్లే ప్రమాదం ఉన్నందున కోనోకార్పస్ మొక్కలను వెంటనే తొలగించాలి. వాటిస్థానంలో వేరే మొక్కలునాటాలి. ఈ మొక్క వల్ల పర్యావరణ, ఆరోగ్య సమస్యలు వస్తున్నాయని అందుకే వీటి పెంపకాన్ని ప్రోత్సహించవద్దని తెలంగాణ పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ ఇటీవలే జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారులకు లిఖిత పూర్వక ఆదేశాలు ఇచ్చారు. జిల్లాలోకలెక్టర్ కోరుతున్న కోనోకార్పస్ మొక్కలను వెంటనే తొలగించేయాలని కోరుతున్నాను. ఆ దిశగా అధికారులు కూడా ఆ ప్రయత్నం చేయాలని కోరుతున్నానన్నారు. తక్షణమే ఆ కోనో కార్పస్ మొక్కలను వెంటనే తొలగించాలని జిల్లా అధికారులను కోరుతున్నట్లు తెలిపారు.

## రాష్ట్రంలో రెవెన్యూ అధికారుల బదిలీలు

**వనపర్తి టౌన్ అక్టోబరు 28 ప్రభాతవార్త:** సోమవారం రాష్ట్ర ప్రభుత్వం ఆయా జిల్లాలోని పలువురు రెవెన్యూ ఉద్యోగులు, అదనపు కలెక్టర్, డిప్యూటీ కలెక్టర్లు, ఆర్డీఓ లను బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఇందులో భాగంగా వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ యం.నగేష్ ను మెదక్ జిల్లాకు మెదక్ జిల్లా అదనపు కలెక్టర్ జి. వెంకటేశ్వర్లు ను వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ గా బదిలీ చేశారు. ఆర్డీఓ పద్మావతి నీ నారాయణపేట స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ గాను, ఆర్డీఓ నారాయణ పేట మధు మోహన్ ను వనపర్తి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (ఎస్.డి.సి) గా బదిలీ చేశారు. వనపర్తి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సి.హెచ్ వెంకటేశ్వర్లు ను భూపాలపల్లి కి బదిలీ చేసి నల్గొండ ఎస్.డి.సి దరూరు సుబ్రమణ్యం ను వనపర్తి ఆర్డీఓ గా బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అదనపు కలెక్టర్ రెవున్యూ యం.నగేష్ 2024 ఫిబ్రవరి,17న వనపర్తిలో అదనపు కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించి పార్లమెంట్ ఎన్నికల విధులు, రెవెన్యూ బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తించారు.

## మహిళా శక్తిని ప్రపంచానికి చాటి చెప్పాలి

**మొదటి పేజీ తరువాయి భాగం..**


మహిళా శక్తి క్యాంటిన్‌లో ఆహారం రుచి చూస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్

కాలేదని, కానీ మక్తల్ నియోజకవర్గంలో రెండు క్యాంటీన్లను ప్రారంభించుకోవడం ఆనందంగా ఉందని తెలిపారు. ఇదే నియోజకవర్గంలో మరో రెండు, మూడు మహిళా శక్తి క్యాంటిన్లను ప్రారం భించుకుందామని అన్నారు. బ్యాంకు ద్వారా రుణం తీసు కుని క్యాంటీన్లతో పాటు ఇతర మహిళశక్తి కార్యక్రమాలను ప్రారంభించి మహిళలుఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్ర మంలో డిఆర్‌డిఎమొగులప్ప, అడిషనల్ డిఆర్‌డిఎ అంజయ్య, మక్తల్ తహసిల్దార్ సతీష్‌కుమార్, ఎంపిడిఓ రమేష్, ఏపీఎం వనజ, మాజీ జడ్పీటిసి లక్ష్మారెడ్డి, గణేష్, రవికుమార్ పాల్గొన్నారు.

## హిందూ స్మశానవాటికను ఏర్పాటు చేయాలి


తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు

**ఖిల్లాఘణపురం అక్టోబరు28 ప్రభాతవార్త:** ఘణపురం మండల కేంద్రంలో హిందూ స్మశాన వాటికను ఏర్పాటు చేయాలని సోమవారం బిజెపి మండల పార్టీ ఆధ్వర్యంలో స్థానిక తహశీల్దార్ సుగుణకు వినతి పత్రం అందజేశారు. ఘణపురం గ్రామానికి సమీపంలో ఉన్న గుట్టల ప్రాంతంలో గత 100 సంవత్సరములుగా అన్ని కులాలకు చెందిన వారు స్మశాన వాటికలు ఏర్పాటు చేసుకున్నారు. శవాలను అక్కడే పూడ్చి పెడుతున్నారు. ఇటీవల స్థానిక ఫారెస్ట్ అధికారులు ఆ స్థలం అటవీశాఖ వారికి చెందినదని ఇక్కడ శవాలను పూడ్చి పెడితే ఇకముందు కేసులు నమోదు చేస్తామని బెదిరింపులకు గురి చేస్తున్నట్లు వారు చెప్పారు. ఈ సమస్యను జిల్లా స్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి వెంటనే స్మశానవాటికలు ఏర్పాటు చేయాలని తహశీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బుచ్చిబాబు గౌడ్, ఓడీసీ జిల్లా కార్యదర్శి ఆశన్న, మండల బిజెపి ప్రధాన కార్యదర్శి ఈ సత్యనారాయణ యువ మోర్చా అధ్యక్షులు గోపి, శివశంకర్, వెంకటేష్, రామచంద్రయ్య, శాంతయ్య, ఆంజనేయులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని వినతి

**బిజినేపల్లి,అక్టోబరు 28 ప్రభాతవార్త :** ఉపాధ్యాయ ధర్మాగ్రహ దీక్షలో భాగంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికై తహసిల్దార్ శ్రీరాములుకు తపస్ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు రాజారెడ్డి, మండల అధ్యక్షుడు భాస్కర్‌గౌడ్ వినతి పత్రం అందజేశారు. సోమవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేసి వారు మాట్లాడుతూ వినతి పత్రం అందజేసి వారు మాట్లాడుతూ ఈ కుబేర్ పెండింగ్‌లో ఉన్న బిల్లులు, ఉపాధ్యాయులు ఇవ్వాల్సిన డీఎల విడుదల, ఇతరత్రా సమస్యల పరిష్కారం చేపట్టి న్యాయం జరిగేలా చూడాలని కోరారు. వారి వెంట ఉపాధ్యాయులు రామకృష్ణ, విష్ణుమూర్తి, ఆనంద్, భాగ్యలక్ష్మి, రాధ తదితరులు ఉన్నారు.


తహసీల్దార్ శ్రీరాములుకు వినతి పత్రం అందజేస్తున్న తపస్ ఉపాధ్యాయులు సంఘం సభ్యులు

# పోలీస్ అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయం

◆ అమరవీరులను స్మరించుకోవడం మనందరి బాధ్యత
◆ వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్
◆ సైకిల్ ర్యాలీని ప్రారంభించిన జిల్లా ఎస్పీ


జెండా ఊపి సైకిల్ ర్యాలీని ప్రారంభిస్తున్న జిల్లా ఎస్పీ

**వనపర్తి అక్టోబరు 28 ప్రభాతవార్త:** పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఆధ్వర్యంలో వనపర్తి జిల్లా పోలీస్ కార్యాలయం నుండి పాలిటెక్నిక్ కళాశాల మైదానం వరకు సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఇట్టి సైకిల్ ర్యాలీని జిల్లా ఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో ఉన్న యువకులు, విద్యార్థులు, వాకర్స్ పోలీస్ అధికారులు , పోలీస్ సిబ్బంది, అందరూ దాదాపుగా 200 మంది వరకు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజా రక్షణలో శాంతి భద్రతల పరిరక్షణలో నిబద్ధతతో విధి నిర్వహణ చేస్తూ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా దేశ సైనికుల్లగా ముందుకు సాగుతున్న పోలీసుల కృషి అభినందనీయమని, ప్రజా క్షేమంకోసం పనిచేస్తూ అమరులైన వారి త్యాగాలను స్మరించుకునేలా ప్రతి సంవత్సరం పోలీస్ ఫ్లాగ్ డే నిర్వహిస్తున్నామని, అమరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని ప్రజలతో మరింత మమేకం అవుతూ వారి పన్నులను పొందేలా విధులు


సైకిల్ ర్యాలీలో పాల్గొన్న వివిధ మండలాల పోలీస్ అధికారులు

నిర్వహిస్తున్నామని, పోలీస్ అమరవీరుల త్యాగాలు స్మరి స్తూ వారి ఆశయ సాధన కోసం సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా మెలగాలని సూచించారు. రక్తంగడ్డ కట్టే చలిలో దురాక్రమణలను అడ్డుకొని దేశం కోసం తమ ప్రాణాలర్పించిన పోలీస్ అమరవీరులను ఎప్పటికీమరవకూడదని అన్నారు. దేశ అంతర్గత భద్రతలో భాంగంగా విధులు నిర్వర్తిస్తూ ప్రతి ఎడాది ఉగ్రవాదుల చేతుల్లో, సంఘం విద్రోహక శక్తుల చేతుల్లో ఎంతో మంది పోలీసులు తమ ప్రాణాలను కోల్పోవడం జరుగుతుందని తెలిపారు. వారందరిని స్మరించుకుంటూ ఈనెల 21 నుండి 31 వరకు ఈసంస్మరణ కార్యక్రమాలను జరుపుకుంటున్నామని తెలియజేశారు. విధి నిర్వహణతో పాటు పోలీసు అధికారులు సిబ్బంది తమ దైనందిన జీవితంలో ఏదో ఒక వ్యాయామాన్ని అలవాటు చేసుకోవాలని ఈసందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలో వనపర్తిఅదనపు ఎస్పిరాందాస్ తేజవాత్, ఏఆర్‌డి ఎస్.సి, వీరారెడ్డి, వనపర్తి డి.ఎస్.పి, వెంకటేశ్వరరావు, వనపర్తి సిఐ, కృష్ణ, కొత్తకోటసిఐ, రాంబాబు, ఆత్మకూరు సిఐ, శివకుమార్, జిల్లాలోనిఅన్నిపోలీస్‌స్టేషన్ల ఎస్సైలు, పోలీసుసిబ్బంది పాల్గొన్నారు.

## ఓటరు చైతన్యంలో ఉత్తమ ప్రచారానికి మీడియా అవార్డు - 2024కు నామినేషన్లు స్వీకరణ


గద్వాల జిల్లా కలెక్టర్
బి.యం సంతోష్

**గద్వాల అక్టోబరు 28 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఓటర్ల విద్యా, అవగాహన పై ఉత్తమ ప్రచారినికి గాను 2024 సంవత్సరానికి మీడియా అవార్డుల కోసం భారత ఎన్నికల సంఘం వివిధ మీడియా సంస్థల నుండి నాయినేషన్లు స్వీకరిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి బి.యం సంతోష్ తెలిపారు. ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్, టెలివిజన్, రేడియో, ఆర్‌లైన్ / సోషల్ మీడియా విభాగాలు మొత్తం 4 కేటగిరీల్లో సంస్థల నుండి నామినేషన్లకు 01.11.2024 లోపల జిల్లా పౌర సంబంధా అధికారి కార్యాలయంలో సమర్పించాలి. 25 జనవరి 2024 జాతీయ ఓటరు దినోత్సవం రోజున ఈ అవార్డులను ప్రదానం చేస్తారు. అవార్డు కింద ప్రశంసా పత్రంతో పాటు జ్ఞాపిక ప్రధానం చేస్తారు. ముఖ్యంగా ఎన్నికల ప్రక్రియలో ఓటర్లను పెద్ద ఎత్తున భాగస్వామెలను చేసేందుకు వారిలో ఓటుహక్కు వినియోగంపై చైతన్యం కలిగించడం, ఓటరుగా నమోదు వంటి వాటిపై ప్రత్యేక కథనాలు ప్రచురణ, ప్రసారం చేయడం ద్వారా ఓటర్ల అదగాహనకు విశేష కృషి చేసి మీడియా సంస్థలకు భారత ఎన్నికల సంఘం ఈ అవార్డులను ప్రధానం చేయనుంది. భారత ఎన్నికల సంఘం, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఎన్నికల నిర్వహణకు తీసుకున్న చొరవ వంటి అంశాల పై ప్రచురితమైన, ప్రసారం చేసిన కథనాలను పరిగణలోకి తీసుకుంటుంది ఎన్నికలకు సంబంధించిన ఖచ్చితమైన సమాచారాన్ని హైలెట్ చేసి ప్రచురణ, ప్రసారం చేసిన అంశాల ఆధారాలను, తదితర అంశాల ఆధారంగా ఉత్తమ ఎంట్రీల్ని ఎంపిక చేసి పురస్కారాలు అందిసనఆతరు. ఎంట్రీలకు సంబంధించి ప్రింట్ మీడియా న్యూస్ 2024 ఏడాది లో ప్రింట్ మీడియా న్యూస్ ఐటమ్స్, ఆర్టికల్స్ ప్రచురితమైన కాలం సెంటీమీటర్లు వివరాలను సాఫ్ట్ కాఫీ ఫీడి ఎఫ్ లేదా న్యూస్ పేపర్, ఆర్టికల్స్ ఫుల్‌సైజ్ ఫోటోకాఫీ, ప్రింట్ కాఫీ వివరాలను సమర్పించాల్సి ఉంటుంది. బ్రాడ్ కాస్ట్ టెలివిజన్ లేదా రేడియో లైతే క్యాంపెయిన్‌కు సంబం ధించిన సీడీ లేదా డీవీడీ లేదా పెన్‌డ్రైవ్ ద్వారా వివరాలు సమర్పించాలి. ప్రసాంమైన అన్ని స్పాట్లు, న్యూస్ వివరాలను, ఓటరు అవగాహనకు సంబంధించిన న్యూస్ ఫీచర్లు లేదా ప్రోగ్రామ్‌లకు సంబంధించిన సీడీ లేదా డీవీడీ లేక పెన్ డ్రైవ్ రూపంలో టెలికాస్ట్, బ్రాడ్ కాస్ట్ అయిన వ్యవధి, తేదీ, సమయం, ఫ్రీక్వెన్సీ వివరాలను సమర్పించాల్సి ఉంటుంది. ఆన్‌లైన్ లేదా సోషల్ మీడియా ఎంట్రీలు పంపించేవారు ఓటరు అవగా హనకు సంబంధించిన ఆ నిర్దేశిత సమయంలో చేసిన పోస్టులు, బ్లాగ్స్, క్యాంపెయిన్లు, ట్వీట్లు, ఆర్టికల్స్ వంటి వాటి వివరాలను పీడీఎఫ్ సాఫ్ట్ కాఫీ లేదా సంబంధిత వెబ్ లింక్ ద్వారా సమర్పిం చాల్సి ఉంటుంది. అన్ని ఎంట్రీలు తప్ప నిసరిగా 2024లో ప్రచురించబడి, ప్రసారం చేయబడి లేదాపోస్ట్ చేయబడిఉండాలి. ఓటర్ల చైతన్యం, అవగాహనపై మీడియా అవార్డ్సు-2024కు ఎంట్రీలు పంపే వారు ఆంగ్లం, హిందీ మిగహా మిగతా భాష లకు సంబంధించి నవి ఆంగ్లం అనువాదంతోకలిపి ఇవ్వాలి. ఎంట్రీలకి సంబం ధించి మీడియాహౌస్‌యొక్క పేరు, అడ్రస్, టెలిఫోన్ నంబరు, ఫ్యాక్స్ నంబర్లు, ఇ-మెయిల్ అడ్రస్ స్పష్టంరాసి డిపిఆర్ఓ కార్యాలయంలో నవంబర్ 1వ తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు అందజేయాల్సిందిగా జిల్లాకలెక్టర్‌ఒక ప్రకటనలో తెలియజేశారు.

## మున్సిపాలిటీలోని సమస్యలు పరిష్కరించాలని సిపిఐ ధర్నా



**అమరచింత అక్టోబరు 28 ప్రభాతవార్త:** అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని 1,2,4,6,7 వార్డుల్లో నెలకొన్న అపరిష్కృత సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిపిఐ ఆధ్వర్యంలో సోమవారం మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి సిపిఐ పట్టణ కార్యదర్శి భాస్కర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ ఏర్పడి నాలుగున్నర సంవత్సరాలు దాటిన ఎక్కడి సమస్యలు అక్కడనే అపరిష్కృతంగా ఉన్నాయని ఆరోపించారు. చెత్త డంపిగ్ యార్డ్ ను తరలించాలని డిమాండ్ చేశారు. 3,4,7 వ వార్డుల్లో మిలిగిపోయిన సిసి రోడ్ల నిర్మాణాలను పూర్తి చేయాలన్నారు. 4వ వార్డుల్లో మహిళలకు మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాలని తహశీల్దార్ కార్యాలయం నుండి కుమ్మరి గేరి వరకు నిరుపయోగంగా ఉన్న కాలువను మరమ్మత్తులు చేసి డ్రైనేజీ నిర్మించాలని డిమాండ్ చేశారు. పట్టణంలో ప్రమాదకరంగా మారిన 11, కెవి విద్యుత్ వైర్లను తొలగించాలని డిమాండ్ చేశారు. ఇనుప స్తంభాలను తొలగించి కొత్త వాటిని ఏర్పాటు చేయాలన్నారు. మంచినీటి సరఫరా సమయాన్ని పెంచాలని ఎప్పటికప్పుడు డ్రైనేజీలోని చెత్తను తీయాలని ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కమిషనర్ నూరల్ నజీబ్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి అబ్రహం, రవీందర్, శ్యాంసుందర్, లక్ష్మీనారాయణ ,సౌలు, ఎర్రన్న తో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మేలైన వేరుశనగ రకాల సాగుతో అధిక ఉత్పత్తి



రైతులకు క్రిమి సంహారక మందులు అందజేస్తున్న కో ఆర్డినేటర్ డా. ప్రభాకర్‌రెడ్డి

**బిజినేపల్లి,అక్టోబరు 28 ప్రభాతవార్త:** వేరుశనగ సామూహిక ప్రదర్శన క్షేత్రాల ద్వారా మేలైన వేరుశనగ రకాల సాగు చేపట్టి అధిక ఉత్పత్తినిచ్చే రకాలను రైతులకు అందించవచ్చని కెవికె కోఆర్డినేటర్ డా. ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని పాలెం కృషి విజ్ఞాన కేంద్రంలో సోమవారం బానాపూర్, వసంతాపూర్, తాడూరు మండలంలోని యత్మతాపూర్, పర్వతాపూర్, నాగర్ కర్నూల్ మండలంలోని నల్లవెల్లి గ్రామాలకు చెందిన రైతులకు వేరుశనగలో సామూహిక ప్రదర్శన క్షేత్రాలపై శిక్షణ నిర్వహించి అవగాహన కల్పించి మాట్లాడారు. జాతీయ ఆహార భద్రత పథకం కింద అధిక మొత్తంలో నూనెగింజ పంటల సాగును ప్రోత్సహించి, 40 ఎకరాల్లో వేరుశనగ పంటను సామూహిక ప్రదర్శన క్షేత్రాలను ఏర్పాటు చేసి రైతులకు కీలక ఉత్పాదకాలు, వినియోగం, మేలైన యాజమాన్య పద్ధతుల గురించి వివరించినట్లు తెలిపారు. ఈ ప్రాంత వాతావరణం, నేల స్వభావం, నీటి వనరుల లభ్యత వంటి అంశాల ఆధారంగా అనువైన రకాలను సాగు చేపట్టి అధిక దిగుబడినిచ్చే రకాలు, కలుపు యాజమాన్యం, క్రిమి సంహారకాల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం అవసరమైన కలుపుమందులు, క్రిమి సంహారకాలను రైతులకు అందజేశారు. కార్యక్రమంలో కేవికే శాస్త్రవేత్తలు డా.బి. రాజశేఖర్, కె.రామకృష్ణ, శైల ఉన్నారు.

## ఏబీవీపీ ఆధ్వర్యంలో రాస్తారోకో


ఆత్మకూరులో ఏబీవీపీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహిస్తున్న దృశ్యం

**ఆత్మకూరు అక్టోబరు28 ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు చెల్లించాల్సిన ఫీజు రియంబర్స్మెంట్ పెండింగ్ బిల్లులను ప్రభుత్వం తక్షణమే చెల్లించాలని అచల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో సోమవారం రోజు మండల కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని గాంధీ చైరస్తాలో రాస్తారోకో నిర్వహించారు. రాస్తారోకోని ఉద్దేశించి ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాయి కుమార్ మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికల ముందు విద్యారంగ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం 100 రోజుల్లోనే చర్యలు తీసుకుంటుందని రేవంత్ రెడ్డి స్పష్టమైన హామీ ఇచ్చినప్పటికి ప్రభుత్వం ఏర్పడి 300 రోజులు కావస్తున్న నేటికి కనీసం విద్యాశాఖకు మంత్రిని కూడా కేటాయించకపోవడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తుందని ఆయన తీవ్రస్థాయిలో ఆరోపించారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 7500 కోట్ల నిధులను పెండింగ్లో ఉంచడం వల్ల పేద విద్యార్థిని విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను తక్షణమే భర్తీ చేసి విద్యారంగ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని లేని పక్షంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు పునుకుంటామని ఆయన హెచ్చరించారు. రాస్తారోకో మూలంగా ఆత్మకూర్, మహబూబ్‌నగర్ ,కొత్తకోట మీదుగా వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇక్కట్లకు గురయ్యారు. అనంతరం తహశీల్దార్ చాంద్ భాషాకు సమస్యలతో కూడిన వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ వనపర్తి జిల్లా కన్వీనర్ అర్జున్, ఏబీవీపీ నాయకులు వాణి ,గణేష్ తదితరులతో పాటుగా విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రేపు పీయూలో అవగాహన కార్యక్రమం

**మహబూబ్‌నగర్ బ్యూరో,అక్టోబరు 28 ప్రభాతవార్త :** పాలమూరు యూనివర్సిటీ రాజనీతి విభాగం ఆధ్వర్యంలో డిగ్రీ స్థాయిలో రాజనీతి శాస్త్రం కరికులంపై ఫార్మసి కాలేజ్ ఆడిటోరియంలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు వైస్ ఛాన్సలర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన బ్రోచర్ ను ఆచార్య శ్రీనివాస్, రిజిస్ట్రార్ డా. మధుసూదన్‌రెడ్డి యూనివర్సిటీలో సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో విసి మాట్లాడుతూ పియు పరిధిలో డిగ్రీ అండ్ పిజి రాజనీతి సబ్జెక్టుల్లో మారుతున్న కాలానుగుణంగా ఏర్పాటు చేసిన కరికులంపై అవగాహన కార్యక్రమం ఉంటుందని, ప్రొ॥ రామిరెడ్డి అంతర్జాతీయ సంబంధాలపై ప్రసంగిస్తారని అన్నారు. కన్వీనర్ డా. కుమారస్వామి మాట్లాడుతూ, ఈ అవగాహన కార్యక్రమం డిగ్రీ అండ్ పిజి స్థాయిలో బోధించే అధ్యాపకులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ఆయా కాలేజీ యాజమాన్యాలు అధ్యాపకులను ఈ అవగాహన కార్యక్రమానికి పంపాలని కోరారు. కార్యక్రమంలోడా. భూమయ్య, డా. విజయభాస్కర్, డా. సోమేష్ పాల్గొన్నారు.

## బిజెపి సభ్యత్వ నమోదు

**మాగనూరు,అక్టోబరు 28 ప్రభాతవార్త:** మండల కేంద్రంలో సభ్యత్వ నమోదు గురించి ఈ మూడు రోజుల పాటు సభ్యత్వ ఇంఛార్జి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందె బాబయ్య మాట్లాడుతూ దేశంలో సభ్యత్వ నమోదు విస్తృతంగా జరుగుతుంది. ఇక మూడు రోజుల పాటు సభ్యత్వ నమోదు అవకాశం ఉంటుంది. ప్రతి భారతీయ జనతా పార్టీ మండల నాయకులు జిల్లా నాయకులు ప్రతి బూతుకు 100 చొప్పున తప్పనిసరిగా సభ్యత్వ నమోదు కార్యక్రమాలు చేయాల్సిందిగా చెప్పారు. సభ్యత్వ నమోదు కార్యక్రమం ఎంత పెద్ద మొత్తంలో చేస్తే రేపు రాబోయే రోజుల్లో స్థానిక ఎన్నికల్లో బిజెపి పార్టీకి అంతా బలం చేకూరుతుందని ఈ సందర్భంగా తెలిపారు. దేశంలో మూడోసారి అధికారం చేపట్టిన తర్వాత అనేక సంక్షేమ కార్యక్రమాలు పేదలకు అందించడం జరుగుతుందన్నారు. దేశంలో సుస్థిరమైన పాలన అందిస్తున్న శుభ సందర్భంగా ప్రజానీకం భారతీయ జనతా పార్టీ సభ్యత్వంలో భాగస్వాములైన సభ్యత్వాన్ని విస్తృతంగా పెంచాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సోమశేఖర్‌గౌడ్, మాగనూరు మండల అధ్యక్షుడు నారాయణ, కృష్ణ మండలఅధ్యక్షుడు శ్రీనివాస్, సీనియర్‌నాయకులు మల్లేష్, మండల ప్రధాన కార్యదర్శి అశోక్‌గౌడ్, నల్లి నరసప్ప, పురుషోత్తంరెడ్డి, శ్రీకాంత్, భరత్, సుమంత్, నరసింహ పాల్గొన్నారు.

## నిందితుడికి జైలు శిక్ష

**గోపాల్‌పేట అక్టోబరు28 ప్రభాతవార్త:** గోపాల్‌పేట గ్రామానికి చెందిన బత్తుల నాగశేషి అను వ్యక్తిని అదే గ్రామానికి చెందిన బత్తుల చిన్న బుచ్చన్న తండ్రి పేరు రాములు అను వ్యక్తి, 2021 వ సంవత్సరం డిసెంబర్ 21 వ తేదీన తన పొలానికి ట్రాక్టర్ పై పోవుచుండగా చిన్న బుచ్చన్న ఇటునుంచి బాటలేదని ఆపి గొడవ పెట్టుకుని రాయి తీసుకుని కొట్టగా తలపై బలమైన గాయమైన విషయంలో బాధితుడు గోపాల్ పేట పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి బత్తుల చిన్న బుచ్చన్న పై ఛార్జి షీటు దాఖలు చేశారు. ఈ కేసును విచారించిన సెకండ్ అడిషనల్ న్యాయమూర్తి వైజానకి నిందితునికి ఒకసంవత్సరం జైలు శిక్ష, 500 రూపాయలు జరిమానా విధించిందని గోపాల్ పేట పోలీస్ వారు తెలిపారు.

## మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలు వాయిదా

**ఇటిక్యాల,అక్టోబరు 28 ప్రభాతవార్త :** తెలంగాణ ముఖ్యమంత్రి కప్ మండల స్థాయిక్రీడా పోటీలను మండల కేంద్రంలో ఈనెల 29, 30వ తేదీలలో నిర్వహించాల్సి ఉండగా మండలాల విద్యాశాఖ అధికారులకు హైదరాబాద్‌లో సమావేశంఉండడంతో క్రీడా పోటీలను వాయిదా వేసినట్లు పీఈటీ నరసింహరాజు తెలిపారు. తిరిగి సీఎం కప్ క్రీడా పోటీలను ఏ తేదీలలో నిర్వహించేది త్వరలో విద్యాశాఖ అధికారులు ప్రకటించనున్నట్లు పిఈటి నరసింహరాజు తెలిపారు.

## పెండింగ్ డిఏలు చెల్లించాలి

**మక్తల్,అక్టోబరు28 ప్రభాతవార్త:** ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయులకు చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే విడుదల చేయడంతో తక్షణమే పిఆర్సీ ప్రకటించాలని తపస్ మండల అధ్యక్షుడు రవిందర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం తపస్ ఆధ్వర్యంలో మక్తల్ డిప్యూటీ తహసిల్దార్ పుష్పలతకు వినతి పత్రం అందజేశారు. అలాగే ఈ కుబేర్‌లో పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో తపస్ గౌరవ అధ్యక్షులు నర్సిరెడ్డి, జిల్లా బాధ్యులు భీమ్‌రెడ్డి, నరసింహ, తపస్ నాయకులు వెంకట్‌రాములు, రామాంజనేయులు, రవిందర్‌రెడ్డి, అనిల్‌రెడ్డి, శివకుమార్, ప్రవర్ధన్‌రెడ్డి, శ్రీకాంత్, ప్రసన్నకుమారి, రేణుక, జ్యోతి పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**పెబ్బేరు అక్టోబరు 28 ప్రభాతవార్త:** పెబ్బేరు పట్టణంలో ఇద్దరు వ్యక్తులకు మండల ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ కింద చెక్కులు పంపిణీ చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు చెందిన ఎండి ముజీబ్, సన తన్వీర్ అనారోగ్యానికి గురి కావడంతో ఈ విషయాన్ని మండల ఎంఐఎం నాయకులు ఎంఐఎం పార్టీ పార్లమెంట్ సభ్యులు అసదుద్దీన్ ఓవైసీ అక్బరుద్దీన్ ఓబైసీలు స్పందించి సీఎం చెక్కులు రావడానికి కృషి చేశారు. ఆ చెక్కులను పెబ్బేరు మండల అధ్యక్షుడు ఎండీ అఫ్రోచ్ అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఐఎం పార్టీ మండల ఉపాధ్యక్షులు జాకీర్ ఎంఐఎం పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు సెక్రెటరీ అమౌంట్ మాస్తాన్ సమీర్, అక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రవీందర్‌రెడ్డి వర్ధంతి

**కోయిల్‌కొండ,అక్టోబరు 28 ప్రభాతవార్త:** దివంగత నేత రాష్ట్ర పీసీసీ మాజీ కార్యవర్గ సభ్యులు రవిందర్‌రెడ్డి తృతీయ వర్ధంతి వేడుకలను కుటుంబ సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ నేతలు సోమవారం మండల కేంద్రమైన కోయిల్‌కొండలోని స్వామి వివేకానంద చౌరస్తా ప్రాంతంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై. విద్యాసాగర్‌గౌడ్ హాజరై రెడ్డిగారిరవిందర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడుతూ నారాయణపేట నియోజకవర్గ ప్రజలకు రెడ్డి గారి రవిందర్‌రెడ్డి ఎన్నో సేవలు అందించారని వారి సేవలను కాంగ్రెస్‌పార్టీ ఎన్నటికి మర్చిపోదని ఈసందర్భంగా ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూ ఆప్యాయతతో పలకరిస్తూ ఉండేవారన్నారు. రవిందర్‌రెడ్డి లేని లోటు కాంగ్రెస్ పార్టీలోస్పష్టంగా కనబడుతుందన్నారు. అనంతరం కెజిబివి పాంశాలలో విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రవిందర్‌రెడ్డి సోదరుడు సురెందర్‌రెడ్డి, మాజీ ఎంపిపి వై. మహెందర్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు నారాయణరెడ్డి, యాదయ్య ముదిరాజ్, శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి బండి యాదవ్‌కుమార్, నాయకులు పిట్ల శేఖర్, గౌస్, ఎం.రామస్వామి, జి.మనోజ్‌కుమార్, బండి నాగరాజు, రమేష్ ముదిరాజ్, నరేష్‌చారి, సుధాకర్‌రెడ్డి, యూనుస్‌అలీ, వెంకట్‌రెడ్డి, బసిరెడ్డి, చెన్నారెడ్డి పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలి

**లింగాల,అక్టోబరు 28 ప్రభాతవార్త :** ఉపాధ్యాయులు పాఠశాలలకు సమయపాలన పాటించాలని మండల విద్యాధికారి బషీర్ అహ్మద్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని కొత్తచెరువు తండా, అంబట్‌పల్లి పాఠశాలలను పర్యవేక్షించారు. పాఠశాలలోని పలు రకాల రికార్డులను పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నాణ్యమైన భోజనాన్ని అందించాలని వంట మనుషులకు సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించాలని ఉపాధ్యాయులను కోరారు.